# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 293 | ఆదివారం 19-10-2025 | పేజీలు : 12 | వెల-3






## ఉద్యోగులకు దీపావళి ధమాకా..

వివరాలు 2లో

నవంబరు నుంచి సొమ్ము జమ

'ఆర్టీసీ' ప్రమోషన్లకు పరిష్కారం

రిటైరయ్యేలోగా ఎప్పుడైనా వాడుకునేలా చైల్డ్‌కేర్ లీవ్

పోలీసులకు నవంబరు, జనవరిలో ఈఎల్స్ సొమ్ము

ఉద్యోగ సంఘ భవనాలకు ఆస్తి పన్ను బకాయిలు మాఫీ

60 రోజుల్లో ఈహెచ్ఎస్ సేవలు మెరుగుపరుస్తాం

ఓపీఎస్ వర్తింపుపై ఉపసంఘం



## అలసత్వం.. ఇంకానా!?

ప్రభుత్వం వచ్చి రెండేళ్లైనా కొందరి పనితీరులో మార్పు లేదు.. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యం వద్దు.. సొంత నిర?యాలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దు

ఏ దశలోనూ ఫైళ్లు, పనులు ఆగిపోవడానికి వీల్లేదు.. కేంద్ర గ్రాంట్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి

ప్రతి వారం నివేదికలివ్వండి.. సీఎస్, ముఖ్య కార్యదర్శులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

కొంతమంది అధికారుల పనితీరు బాగాలేదంటూ అసంతృప్తి

ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అన్ని విభాగాల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో అధికారుల అలసత్వాన్ని సహించేది లేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా.. కొంతమంది అధికారుల పనితీరులో మార్పు లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అలసత్వాన్ని వీడాలని తేల్చి చెప్పారు. ఎవరికి వారు సొంత నిర?యాలు తీసుకుని ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని, అన్ని విభాగాల సమన్వయంతో ప్రజలకు మేలు జరిగే నిర?యాలు, కార్యక్రమాలకు ముందుగా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. సీఎంవో కార్యదర్శులు, సీఎస్ రామకృషా?రావుతో శనివారం ఉదయం తన నివాసంలో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే విషయంలో అధికారులు మరింత చురుగ్గా పని చేయాలని చెప్పారు. అన్ని విభాగాల కార్యదర్శుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుని, పనుల పురోగతిని సమీక్షించాలని సీఎసను ఆదేశించారు. ప్రభుత్వం తరపున తీసుకోవాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఎక్కడా కూడా ఫైళ్లు, పనులు ఆగిపోవడానికి వీల్లేదని హెచ్చరించారు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రావాల్సిన నిధులను రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలని అన్ని శాఖల కార్యదర్శులను ఆదేశించారు.



## 'టాస్క్' పూర్తిచేశాడు..!

బదిలీని వదిలించుకుని తిరిగి టాస్క్‌ఫోర్స్‌కు..

కమిషనరేట్‌లో వివాదాస్పదంగా ముగ్గురు కానిస్టేబుళ్ల వ్యవహారం

సిటీ టాస్క్‌ఫోర్స్ నుంచి బదిలీ చేసిన పోలీసు కమిషనర్

జి.కొండూరు పేకాట కేసులో ఆరోపణలతో చర్యలు

నాలుగు రోజుల క్రితం తిరిగి పోస్టింగ్ తెచ్చుకున్న ఓ కానిస్టేబుల్

మరో ఇద్దరు కూడా వచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు

ఈ ముగ్గురికి సహకరిస్తున్న అధికారులపై ఆరా

2లో



## ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు!

పక్కా ప్రణాళికలతో జల్ జీవన్ మిషన్ పనులు..

ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బందికి మొట్టమొదటిసారిగా శిక్షణ

డిప్యూటీ సీఎం పవన్ చొరవతో గడువు పొడిగించిన కేంద్రం

2లో

## బంద్ సక్సెస్



- డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- ఉదయం 6 గంటల నుంచే ధర్నాలు, రాస్తారోకోలు
- స్వచ్ఛందంగా బంద్ పాటించిన విద్య, వ్యాపార సంస్థలు
- నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన ఉద్యోగులు

వివరాలు 2లో

## ఈ ఏడాది కూడా ప్రయాణంలోనే దీపావళిని జరుపుకోవాల్సి వస్తోంది: నారా లోకేశ్

ఏడు రోజుల పర్యటన నిమిత్తం ఆస్ట్రేలియా బయల్దేరిన నారా లోకేశ్

ఏపీ యువతకు అవకాశాలు కల్పించడమే ప్రధాన అజెండా

యూనివర్సిటీల అధిపతులు, ప్రముఖ కంపెనీల సీఈఓలతో సమావేశం

సీఫుడ్ ఎగుమతిదారుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చలు

ఆస్ట్రేలియాలోని తెలుగు కమ్యూనిటీతో భేటీ కానున్న లోకేశ్

పెట్టుబడులే రాష్ట్రానికి ఇచ్చే దీపావళి కానుక అని వ్యాఖ్య



ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి, నైపుణ్య రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా నారా లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరారు. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రాం'లో భాగంగా ఏడు రోజుల పాటు ఈ పర్యటన

## అందరికీ ఉపాధి కల్పించడమే ధ్యేయం



2లో

## ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం: అమిత్ షా

ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా

ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందన్న అమిత్ షా

కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో, ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారో తెలియదని ఎద్దేవా

2లో



## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరిస్తాం

పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క అన్నారు. త్వరలోనే పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సానుకూల నిర?యాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణ పంచాయత్ సెక్రటరీస్ ఫెడరేషన్ ప్రతినిధులు శనివారం ప్రజాభవన్‌లో



# ఉద్యోగులకు దీపావళి ధమాకా..

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం దీపావళి కానుక ప్రకటించింది. ఉద్యోగులకు ఒక విడత డీఏ (కరువు భత్యం) విడుదల చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. నవంబరు నుంచి ఉద్యోగుల ఖాతాల్లో డీఏ సొమ్ము జమ అవుతుందని తెలిపారు. దీనికిగాను నెలవారీగా రూ.160 కోట్లు వెచ్చించనున్నట్టు వెల్లడించారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో శనివారం మంత్రివర్గ ఉప సంఘ సభ్యులు సుదీరంగా చర్చించారు. ఆ తర్వాత రాత్రి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వారితో భేటీ అయ్యారు. ఒక విడత డీఏతో సహా అనేక నిర?యాలను స్వయంగా ప్రకటించారు. ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు రాగానే పీఆర్సీని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోలీసులకు ఒక విడత ఈఎల్స్(ఆర్జిత సెలవులు) ఇస్తామని, దీన్ని రెండుసార్లుగా నవంబరులో రూ.105 కోట్లు, జనవరిలో రూ.105 కోట్లు చెల్లిస్తామని సీఎం చెప్పారు. ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్న హెల్త్‌కార్డు సేవలను 60 రోజుల్లో వారి అవసరాలకు తగినట్టుగా మెరుగుపరుస్తామని తెలిపారు. అలాగే, 180 రోజుల చిన్నారుల సంక్షరణ సెలవుల(చైల్డ్‌కేర్ లీవు)ను వారు రిటైర్ అయ్యేలోగా ఎప్పుడైనా వాడుకోవచ్చని వెల్లడించారు. ఉద్యోగ సంఘాల కార్యాలయాలకు ఒకప్పుడు ఆస్తిపన్నుకి మినహాయింపు ఇచ్చామని, తర్వాత మునిసిపాలిటీల్లో ఆస్తి పన్ను కట్టాలంటూ వారికి జరిమానాల మీద జరిమానాలు వేశారని చెప్పారు. ఇప్పుడు వాటన్నింటినీ రద్దు చేస్తున్నామని, ఇకపై ఆస్తిపన్ను కట్టాల్సిన అవసరం లేకుండా నిర?యం తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫ్యూన్, వాచ్‌మెన్, అటెండర్, జూనియర్ అసిస్టెంట్, ప్లంబర్ విధులు నిర్వహించే ఉద్యోగాల పేర్లు గౌరవప్రదంగా మార్చుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. 2004కి ముందు ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా భర్తీ అయి, ఉద్యోగాల్లోకి వచ్చిన వారికి ఓపీఎస్ వర్తించేలా సుప్రీంకోర్టు వెలువరించిన నిర?యం అమలుచేసేందుకు మంత్రి వర్గ ఉపసంఘం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఉద్యోగుల ఇతర సమస్యలపై కూడా ఈ కమిటీ ఎప్పటికప్పుడు చర్చించి సరైన నిర?యాలు తీసుకుంటుందని వెల్లడించారు. కాగా, పోలీసులకు 4 విడతల సరెండర్ లీవుల సొమ్ము చెల్లించాలి. ఒక్కొక్క విడతకు దాదాపు రూ.210 కోట్ల చొప్పున మొత్తం రూ.835 కోట్లు ఉంటుందని ముఖ్యమంత్రి వివరించారు.

**ఇతర రాష్ట్రాల్లో తగ్గిస్తున్నారు!** దక్షిణాది రాష్ట్రాలన్నీ తమ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు, ఇతర నిర్వహణ ఖర్చులు తగ్గించుకుంటూ, వాటిని మూలధనంగా ఖర్చు చేస్తూ ఆదాయం స ంపాదిస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. కానీ, రాష్ట్రంలో పరిస్థితులు భిన్నంగా ఉనాయన్నారు. ఈ విషయం ప్రతి ఉద్యోగికీ, ప్రజలకు అర్థం కావాలన్నారు. "దాపరికం లేదు. ప్రజల పక్షాన ట్రస్టీగా పనిచేస్తున్నాం. ఎక్కడా ఎవరినీ కించపరచడం లేదు. 2024-25లో మనరాష్ట్రం సొంత ఆదాయంలో జీతాలు, పెన్షన్లు, ఇతర నిర్వహణ ఖర్చులు 93 శాతానికి చేరా యి. 2025-26లో 93.5 శాతం ఉన్నాయి. 2024-2 5లో రూ.51,462 కోట్లు, 2025-26లో రూ.51,202 కోట్లు మానవ వనరుల(హెచ్‌ఆర్)కు ఖర్చు పెడుతున్నాం. కానీ, 2020-21లో తమిళనాడు 63 శాతం ఉన్న హెచ్‌ఆర్ ఖర్చును ఇప్పుడు 42 శాతానికి, కేరళ 106 శాతం నుంచి 68 శాతానికి, కరా?టక 49 శాతం నుంచి 38 శాతానికి, తెలంగాణ 58 శాతం నుంచి 38 శాతానికి తగ్గించుకున్నాయి. ఏపీలో మాత్రం పరిస్థితులు రివర్స్‌లో ఉన్నాయి. జీపీఎసడబ్ల్యూఎస్ వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు. ఆప్కాస్, ఆర్టీసీ అన్ని కలిపి రూ. 10,0 00 కోట్ల అదనపు ఖర్చు వచ్చి చేరింది. ఆ స్థాయిలో ఆదాయం మాత్రం పెరగలేదు. 94 కేంద్ర ప్రాయోజిత పథకాలకు వైసీపీ హయాంలో డబ్బులివ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రూ.9,371 కోట్లు ఖర్చు చేసి వాటిని పునరుద్ధరించాం. జల్‌జీవన్ మిషన్‌పై కేంద్రం రూ.2 లక్షల కోట్లు ఖర్చు పెడితే రాష్ట్రంలో కేవలం రూ.2,000 కోట్లు కూడా జరగలేదు." అని సీఎం అన్నారు.

**తప్పులు సరిచేస్తున్నాం..** 16 నెలలుగా రూ.15,920 కోట్ల పెండింగ్ సొమ్మును చెల్లించామని సీఎం చంద్రబాబు చెప్పారు. పాత బిల్లులన్నీ రూ.23,556 కోట్లు సిస్టమ్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. పునరుద్ధరించిన కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ.9,371 కోట్లు ఖర్చు పెట్టినట్టు తెలిపారు. ఆర్థిక సంఘం గ్రాంట్లు రూ.2,793 కోట్లు చెల్లించామన్నారు. "సంక్షేమ కార్యక్రమాలు 'సూపర్-6' అమలు చేశాం. ఉద్యోగుల బాధ్యత కూడా మాదే. మనసుంది కానీ మార్గం లేదు. ఇవ్వలేని పరిస్థితి తీసుకొచ్చారు. కారణాలు ఏవైనా కావచ్చు దక్షిణాదిలో వెనుకబడిపోతున్నాం. ఆదాయం పెరగాలి. అభివ ృద్ధి కూడా ముందుకెళ్లాలి. ఒకప్పుడు రోడ్లన్నీ గుంతలే. అవి వేరే రాష్ట్రాల్లో ప్రకంపనలు స ృష్టిస్తున్నాయి. కానీ, ఆ సమస్యను మనం అధిగమించాం. ఇది ప్రారంభం మాత్రమే." అని చంద్రబాబు తెలిపారు.

## ఈ ఏడాది కూడా ప్రయాణంలోనే దీపావళిని జరుపుకోవాల్సి వస్తోంది: నారా లోకేశ్

కొనసాగనుంది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి కొన్ని ఆస్ట్రేలియన్ కంపెనీల పెట్టుబడులను తీసుకురాగలిగితే, అదే మన ప్రజలకు ఉత్తమమైన దీపావళి కానుక అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. "ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివ ృద్ధే లక్ష్యంగా నేను ఈ రోజు ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరాను. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రామ్' కింద ఏడు రోజుల పాటు ఇక్కడ పర్యటించనున్నాను. ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం మన యువతకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త అవకాశాల ద్వారాలు తెరవడమే.ఇందులో భాగంగా ఆస్ట్రేలియాలోని ప్రముఖ యూనివర్సిటీల అధిపతులు, టాప్ కంపెనీల సీఈఓలు, నైపుణ్యాభివ ృద్ధి శాఖ మంత్రులతో సమావేశం కాబోతున్నాను. ఈ చర్చల ద్వారా మన రాష్ట్ర యువతకు ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ఒక మార్గం సుగమం చేయాలనేది నా సంకల్పం. అదే సమయంలో, అమెరికా టారిఫ్‌ల కారణంగా ఇబ్బందులు పడుతున్న మన సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులకు అండగా నిలవాలనుకుంటున్నాను. వారికి కొత్త మార్కెట్లను అన్వేషించేందుకు ఆస్ట్రేలియన్ సీఫుడ్ అసోసియేషన్‌తో ప్రత్యేకంగా సమావేశమై చర్చిస్తాను. అలాగే, ఇక్కడ ఎంతో ఉత్సాహంగా ఉండే మన తెలుగు ప్రవాసులతో కూడా కాసేపు సమయం గడపనున్నాను. వారి ఆలోచనలు, సలహాలు నాకు ఎప్పుడూ కొత్త శక్తిని ఇస్తాయి. ఈ ఏడాది కూడా సీఐఐ రోడ్‌షో కారణంగా దీపావళిని ప్రయాణంలోనే జరుపుకోవాల్సి వస్తోంది. కానీ, ఈ పర్యటన విజయవంతమై కొన్ని ఆస్ట్రేలియా కంపెనీలు మన ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే, మన ప్రజలకు అంతకంటే విలువైన పండుగ బహుమతి మరొకటి ఉండదు. అదే నేను కోరుకునే అసలైన పండుగ" అని లోకేశ్ వివరించారు.

# అందరికీ ఉపాధి కల్పించడమే ధ్యేయం

చదువుకున్న వారందరికీ స్థానికంగా ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తున్నట్లు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. అల్లాడ ఎల్.కె.రోడ్డు నుంచి పారశెల్లి మీదుగా రెల్లివలస వరకు రూ.3.20 కోట్ల ఉపాధి నిధులతో నిర్మించిన బీటీరోడ్డును శనివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంజనీరింగ్ చేసిన వారికి ఉపాధి కల్పించడానికి పలాసలో ఎయిర్‌పోర్ట్, మూలపేటలో పోర్టు నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉన్నత చదువులు పూర్తి చేసిన వారికి స్థానికంగా ఉద్యోగావకాశాలు కల్పించడానికి జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టడానికి అనేక కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. గూగుల్ కంపెనీ విశాఖలో రూ.1.35 వేల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి రావడం ఉత్తరాంధ్ర ప్రజల అదృష్టమన్నారు. అభివ ృద్ధి పనులు చూసి ఓర్వలేని వైసీపీ రెడ్ బుక్ కథలు చెబుతోందని అన్నారు. వాటిని ప్రజలు నమ్మవద్దని కోరారు. అల్లాడ శ్రీవేంకటేశ్వరాలయం వద్ద కల్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, టీడీపీ నియోజకవర్గం సమన్వయకర్త బగ్గు అర్చన, శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయిప్రత్యూష, తహసీల్దారు జె.రామారావు, ఇన్‌చార్జి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, టీడీపి నాయకులు దాసునాయుడు, కింజరాపు సత్యం, వెలమల రాజేంద్రనాయుడు, బగ్గు గోవిందరావు, సనపల రమణ, జెడ్పిటీసీ ప్రతినిధి మెండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**పార్కు ప్రారంభం..** నరసన్నపేట మండలం పారసెల్లి గ్రామంలో సీసీ రోడ్డు, చిల్డ్రన్ పార్కును కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. అభివ ృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు.

**కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివ ృద్ధి** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివ ృద్ధి సాధ్యమని కేంద్రమంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. సవర మాళువ నుంచి మాళువ వరకు నిర్మించిన సిమెంటు రోడ్డును శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సంక్షేమంతో పాటు అభివ ృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ప్రధానమంత్రి మోదీ సహాయ సహకారాలు అందిస్తుండడంతో రాష్ట్రం అభివ ృద్ధిలో పరుగులు తీస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, తహసీల్దారు విజయలక్ష్మి, ఎంపీడీవో మోహన్‌కుమార్, నియోజవవర్గ ఇన్‌చార్జి బగ్గు అర్చన, ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, టీడీపి రాష్ట్ర బీసీ సెల్ ప్రతినిధి ధర్మాన తేజకుమార్, సారవకోట సొసైటీ అధ్యక్షులు సురవరపు తిరుపతిరావు, మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**ఇరువర్గాల ఘర్షణ** సిమ్మెంటు రోడ్డు ప్రారంభానికి మాళువ వెళ్లిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు... ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు వర్గం ఆహ్వానం మేరకు సర్పంచ్ నక్క రాజు ఇంటికి వెళ్లారు. దీంతో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రతినిధి వర్గం అభ్యంతరం తెలిపారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో కేంద్ర మంత్రి జోక్యం చేసుకొని...వివాదం సద్దుమణిగేలా చేశారు.

## ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం: అమిత్ షా

ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడుకుందామని కేంద్ర మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ, బీహార్‌లో ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందని, వారి కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో, ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారో వారికే తెలియదని ఎద్దేవా చేశారు.మోదీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి బీహార్‌లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కిడ్నాప్‌లు, కుల ఘర్షణలకు తెరపడిందని అమిత్ షా అన్నారు. గత పాలనలో బీహార్‌లో ఏమాత్రం అభివ ృద్ధి జరగలేదని, గత ఇరవై ఏళ్ల కాలంలో దానిని పూడ్చామని తెలిపారు. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతామని ఆయన అన్నారు. కొత్త ముసుగు ధరించి ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్న వారిని ఓటర్లు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బీహార్‌లో పరిశ్రమలకు సరిపడే భూములు లేకపోవచ్చుని, కానీ నాణ్యమైన శ్రామిక శక్తి ఉందని అన్నారు. రాష్ట్రాన్ని ఏఐ హబ్‌గా మార్చాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరిస్తాం

మంత్రి సీతక్కను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా.. గతంలో తమకు రూ.104 కోట్ల బిల్లులు విడుదల చేయించడం, డిప్యూటేషన్‌లకు అనుమతి ఇవ్వడం వంటి నిర?యాలు తీసుకున్నందుకు మంత్రికి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి ఎం. శశిధర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



## బీజేపీ, కాంగ్రెస్‌ల తీరు.. హంతకులే నివాళులర్పించినట్లుంది

దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్.. బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ.. బంద్‌కు మద్దతు తెలపడం చూస్తుంటే హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లుందని తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రాజీనామ చేసి రాజకీయ సంక్షోభం స ృష్టిస్తేనే బీసీల రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతుందన్నారు. బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్‌కు మద్దతు ప్రకటించిన కవిత.. జాగ ృతి, యూపీఎఫ్ నాయకులతో కలిసి ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజంగా బీసీ రిజర్వేషన్ల పై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు మోదీ కాళ్లు పట్టుకునైనా రిజర్వేషన్లు సాధించాలని డిమాండ్ చేశారు. 8 మంది బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తదని, ఈ విషయంలో బీజేపీ ఎంపీలు నిర్లక్ష్యం వహిస్తే, వారి ఇళ్లను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమం చేపడతామని కవిత అన్నారు. కాగా, కేసీఆర్ మరో రాజకీయ వారసత్వం రాష్ట్ర రాజకీయాల్లోకి రంగప్రవేశం చేసింది. తాజాగా బీసీ బంద్‌లో కవితతో పాటు ఆమె పెద్ద కుమారుడు ఆదిత్య(21) పాల్గొన్నారు. ప్లకార్డు చేతపట్టి నినాదాలు చేశారు. ఇటీవలే అమెరికాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ఆదిత్యకు రాజకీయాలంటే తల్లికిమాదిరిగానే ఆసక్తి. బీసీల కోసం తనతల్లి చేస్తున్న ఉద్యమాలకు ప్రతి ఒక్కరూ మద్దతివ్వాల్సిన అవసరముందని ఆయన అన్నారు.




# ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు!

రాష్ట్రవ్యాప్తంగా జల్‌జీవన్ మిషన్ పనులు వేగం పుంజుకున్నాయి. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు, ప్రతి గ్రామానికి రక్షిత నీటి భద్రత లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముం దుకెళ్తోంది. ఈ పనుల వేగవంతానికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించడం ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు. సిబ్బంది సామర్థ్యాల పెంపు, నీటి నాణ్యత, శుద్ధి, సరఫరాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గ్రామీణ రక్షిత తాగునీటి సరఫరా విభాగం సిబ్బందిలో అంతర్గత సామర్థ్యాలు పెంచేలా క్షేత్రస్థాయిలో చిన్న ఉద్యోగి నుంచి రాష్ట్రస్థాయిలోని ఉన్నత ఇంజనీర్ వరకు శిక్షణ ఇస్తున్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం జల్‌జీవన్ మిషన్ లక్ష్యాలను దెబ్బతీస్తే...పవన్‌కల్యాణ్ క ృషి, ప్రణాళిక జల్‌జీవన్ మిషన్‌కు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. గత ప్రభుత్వ ధోరణి కారణంగా నిధులు మురిగిపోయే పరిస్థితి తలెత్తగా...సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభ్యర్థనలతో కేంద్రం జల్‌జీవన్ మిషన్ పథకం నిర్దేశిత గడువును నాలుగేళ్లపాటు పొడిగించింది. ఈ ఏడాది ఐదు జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లతో పనులు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే కోటి మంది దాహార్తి తీరుతుంది. దీంతో రానున్న 30 ఏళ్ల కాలానికి, 1.21 కోట్ల మందికి రక్షిత తాగునీరు ఇవ్వాలన్న సంకల్పం నెరవేర నుంది.

**ప్రకాశం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టు..** ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి తాగునీటి కష్టాలు తీర్చడమే లక్ష్యంగా జల్‌జీవన్ మిషన్ పథకం కింద జూలై 4వ తేదీ రూ. 1,290 కోట్లతో మెగా ప్రాజెక్టుకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బందిపడుతున్న పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల తాగునీటి అవసరాలు ఈ ప్రాజెక్టుతో తీరుతాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రకాశం జిల్లాలో ఇంత పెద్ద తాగునీటి ప్రాజెక్టును ప్రారంభించలేదు. అలాగే, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, గుంటూరు, చిత్తూరు జిల్లాల్లోనూ తాగునీటి సరఫరా మెగా ప్రాజెక్టులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. ప్రతి ప్రాజెక్టును పవన్ కల్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మొట్టమొదటసారిగా సిబ్బందికి నీటి భద్రత, నాణ్యత పెంపు, సుస్థిర నిర్వహణ, వ్యర్థ జలాల పునర్వినియోగం, క్షేత్రస్థాయి పరిశీలన తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో ఎస్‌ఈ, ఈఈ స్థాయి అధికారుల నుంచి జిల్లా స్థాయిలో డిప్యూటీ ఎంపీడీఓలు, ఏఈ స్థాయి వరకు సుమారు 1400 మందికి శిక్షణ పూర్తి చేశా రు. గ్రామస్థాయి సిబ్బందికి నవంబరు, డిసెంబరుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన తాగునీటి సరఫరాకు సాంకేతిక వినియోగంపై శిక్షణ ఇస్తున్నారు. రోజుకు ప్రతివ్యక్తికి 55 లీటర్ల సురక్షిత తాగునీరు అందించాలన్న ప్రధాని సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ జల్‌జీవన్ మిషన్ పనులను ముందుకు తీసుకెళ్తున్నారు.

# 'టాస్క్' పూర్తిచేశాడు..!

పోలీసు కమిషనరేట్‌కు టాస్క్‌ఫోర్స్ విభాగం గుండెకాయ వంటిది. మొత్తం విభాగాలన్నింటిలో దీనికి అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. సర్వీసు ట్రాక్ రికార్డు బాగున్న వారికే ఇందులో స్థానం కల్పిస్తారు. ఈ విభాగం పర్యవేక్షణ విజయవాడతో పాటు ఎన్టీఆర్ జిల్లా మొత్తం ఉంటుంది. పోలీసు కమిషనర్ ఆధీనంలో ఉంటుంది. నగరంలో కీలకమైన కేసుల దర్యాప్తు బాధ్యతలను ఈ విభాగానికే అధికారులు అప్పగిస్తారు.

**ఆ ముగ్గురు బదిలీ** కొద్దినెలల క్రితం జి.కొండూరులో జరిగిన పేకాట శిబిరంపై దాడిచేసి పట్టుకోవడానికి ఒక బ ృందం అక్కడికి వెళ్లింది. ఆ సమయంలో ఈ బ ృందం వ్యవహరించిన తీరుపై భారీగా ఆరోపణలు వచ్చాయి. పేకాట శిబిరం నిర్వహణకు సంబంధించి అసలు సూత్రధారిని తప్పించారన్నది ప్రధాన ఆరోపణ. పేకాటరాయుళ్ల నుంచి స్వాధీనం చేసుకున్న మొత్తానికి, జి.కొండూరు పోలీసులకు అప్పగించిన మొత్తానికి మధ్య వ్యత్యాసం కూడా కనిపించింది. ఈ వ్యవహారాన్ని మొత్తం ముగ్గురు కానిస్టేబుళ్లు చక్కబెట్టారు. పేకాట విషయం, అక్కడ జరిగిన తతంగం మొత్తం బయటకు రావడంతో ఈ ముగ్గురు గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నారు. నాడు టాస్క్‌ఫోర్స్‌కు ఏడీసీపీగా పనిచేసిన అరిటాకుల శ్రీనివాసరావును వెంటబెట్టుకుని పోలీసు కమిషనర్ కార్యాలయానికి వెళ్లారు. తాము ఏ తప్పూ చేయకుండా బురద జల్లుతున్నారని అతి వినయాన్ని ప్రదర్శించారు. అప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోని పోలీసు కమిషనర్ తర్వాత విచారణ చేయించారు. ఈ ముగ్గురూ పేకాట శిబిరం వద్ద ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించారన్న వాస్తవాలు తెలిశాయి. దీంతో ఉన్నట్టుండి టాస్క్‌ఫోర్స్ నుంచి ఈ ముగ్గురిని తలో విభాగానికి బదిలీ చేశారు. ఒక కానిస్టేబుల్‌ను మహిళా పోలీస్‌స్టేషన్‌కు, మరో కానిస్టేబుల్‌ను ట్రాఫిక్‌కు, ఇంకో కానిస్టేబుల్‌ను సీసీఎస్‌కు బదిలీ చేశారు. ఈ బదిలీని నిలుపుదల చేసుకోవడానికి త్రిమూర్తులు అనేక ప్రయత్నాలు చేశారు. అయినా చివరికి బదిలీ వేటు తప్పలేదు.

**ఒకరి తర్వాత ఒకరు** టాస్క్‌ఫోర్స్ పేరును ఉపయోగించుకుంటే ఎలాంటి మేలు జరుగుతుందో తెలుసుకున్న ఈ త్రిమూర్తులుకు దానిపై ప్రేమను ఏమాత్రం తగ్గించుకోలేదు. ఇక్కడి నుంచి మహిళా పీఎస్‌కు బదిలీ అయిన కానిస్టేబుల్ తిరిగి సీటీఎఫ్‌లో పోస్టింగ్ దక్కించుకున్నాడు. నాలుగు రోజుల క్రితమే మహిళా పీఎస్ నుంచి ఇక్కడికి వచ్చి రిపోర్టు చేశారు. ఒక అధికారి సహకారంతో ఆయన టాస్క్‌ఫోర్స్‌లో అడుగుపెట్టినట్టు తెలుస్తోంది. త్రిమూర్తుల్లో ఒకరికి మార్గంసుగమం కావడంతో మిగిలిన ఇద్దరూ అదే బాటలో వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు ట్రాఫిక్‌లో ఉన్న కానిస్టేబుల్ సీటీఎఫ్‌కు రావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాడు. ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని తనకు అనుకూలంగా ఉన్నవారితో మంతనాలు చేస్తున్నాడు. ఇతనికీ లైన్‌క్లియర్ అయిపోతే విజిలెన్స్‌లో ఉన్న కానిస్టేబుల్ కూడా ఇక్కడికి రావడానికి అడుగులు వేయాలని చూస్తున్నాడు. పోలీసు కమిషనర్‌కు కొంతమంది అధికారులు అసలు విషయం చెప్పకుండా ఆయన బిజీగా ఉన్న సమయాల్లో బదిలీ ఉత్తర్వులపై సంతకాలు చేయించుకుంటున్నారన్న ప్రచారం కమిషనరేట్‌లో జరుగుతోంది.

# అలసత్వం.. ఇంకానా!?

ఏయే పథకాల్లో రాష్ట్ర వాటాను చెల్లిస్తే.. కేంద్రం నుంచి నిధులు వస్తాయో.. వాటికి ముందుగా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఇకపై సీఎసతోపాటు సీఎంవో అధికారులు తమ పరిధిలోని విభాగాలపై ప్రతి వారం తనకు నివేదికలు అందించాలని, తానే స్వయంగా వాటిపై సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.

# బంద్ సక్సెస్

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన బంద్ శనివారం జిల్లాలో విజయవంతమైంది. బంద్‌కు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్, వామపక్షాలు, టీజేఏసీ, తెలంగాణ జాగ ృతి, రాజ్యాధికారపార్టీ, ఎమ్మార్పీస్‌తోపాటు కుల, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి. పోలీసులు జిల్లావ్యాప్తంగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటలకే వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్దకు చేరుకుని ఆందోళనలను చేపట్టారు. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ప్రైవేట్ విద్యాసంస్థలకు యాజమాన్యాలు ముందే సెలవులు ప్రకటించి పాఠశాలలు, కళాశాలలను మూసివేశారు. ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆర్టీసీ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలను ధరించి బీసీ బంద్‌కు సంఘీభావం ప్రకటించారు. బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఆర్టీసీ బస్సులను నడిపించడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు నల్లబ్యాడ్జీలను ధరించి బంద్‌కు సహకరించారు. బంద్‌ను విజయవంతం చేసేందుకు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు బైక్ ర్యాలీలు నిర్వహించి దుకాణాలు, వ్యాపార సంస్థలను బంద్ చేయించారు. కరీంనగర్ జిల్లాకేంద్రంలో బీఆర్‌ఎస్ నేతలు, శ్రేణులు బంద్‌లో కనిపించక పోవడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సుడా, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు, ఆలోఫర్స్ నరేందర్‌రెడ్డి, వైద్యుల అంజన్‌కుమార్, పులి అంజనేయులు, బోనాల శ్రీనివాస్ పలువురు కార్పొరేటర్లు, నాయకులు బంద్‌లోపాల్గొన్నారు. బస్టాండ్, టవర్‌సర్కిల్, తెలంగాణచౌక్‌లో బంద్‌ను పర్యవేక్షించారు. 42శాతం బీసీ రిజర్వేషన్లకు బీజేపీ సానుకూలంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లోని ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మోసం చేసిందని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు విమర్శించారు. సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పార్టీ శ్రేణులతో కలిసి బస్టాండ్ ఎదుట ఆందోళన చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించకుండా బీసీపట్ల మొసలికన్నీరు కార్చుతుందని విమర్శించారు. ఏఐఎఫ్‌బీ నాయకులు అంబటి జోజిరెడ్డి, ఆల్‌ఇండియా యూత్‌లీగ్ బాధ్యులు బండారి శేఖర్, తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ ఆధ్వర్యంలో పలువురు ఆ కుల సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు.

## బాల అకాడమీ పాఠశాల నందు ఆసక్తికరంగా సాగిన ఊదారంగు ఆక్టివిటీ.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక బాల అకాడమీ పాఠశాలలో నేడు 18-10-2025 శనివారం రంగులు - ప్రత్యేకతలు కార్యక్రమంలో భాగంగా వంగపండు రంగు ఆక్టివిటీ చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు వంగపండు దుస్తులు ధరించి, వంగపండు రంగు ఆట వస్తువులు తీసుకొని వచ్చారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన కరెస్పా%శీ%డెంట్ ఎం జి వి రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత హాజరై వారు మాట్లాడుతూ ఇంద్రధనస్సు లోపలి అంచున ఉన్న ఏడవ రంగు వైలెట్ అనగా వంగపండు రంగు. ఈ రంగు ని ఊదారంగు అనికూడా పిలుస్తారు. వైలెట్ అనే మొక్క యొక్క పుష్పం నుండి ఈ పేరు వచ్చిందని అన్నారు. ఈ వంగపండు రంగు మాయాజాలన్ని, సమృద్ధి మరియు సంపదను సూచిస్తుందని , తెలివిని మరియు నియంత్రణ శక్తిని పెంచే రసాయనాలను ఉత్పత్తి చేసే శక్తి గలది అని వంగపండు రంగు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరెస్పా%శీ%డెంట్ ఎం జి వి రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత చిన్నారులు మరియు ఉపాద్యాయుల బృందం పాల్గొన్నారు.




## నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహణ.





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వఛ్ే ఆంధ్ర- స్వఛ్ే దివస్" కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లు సర్కిల్ ఆఫీస్ ఎస్ డి పి ఓ ఆఫీసుల యందు మరియు హెడ్ క్వార్టర్ నందు గల జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలు,మోటర్ వెహికల్ విభాగం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు, ఆయుధ విభాగం, కానారేన్స్ హాల్ పరిసరాలు, డి సి ఆర్ బి, స్పెషల్ బ్రాంచ్, పాస్పోర్ట్ కార్యాలయం, సైబర్ క్రైమ్ కార్యాలయం ఇలా అన్ని విభాగాల నందు గల సిబ్బంది ఈ స్వఛ్ే ఆంధ్ర స్వఛ్ే దివస్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించి చిన్న చిన్న గుంతలు పూడ్చారు. మన ఇల్లు లాగానే మన కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ స్వఛ్ేఆంధ్ర - స్వఛ్ేదివస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రపరచడంలో సహాయ పడుతుందని నమ్ముతూ నేటి నుండి నాతోటి వారికి స్వఛతేపై అవగాహన కల్పించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు.





### హ్యామ్ రోడ్లను సరే.. మా బకాయిలు కూడా విడుదల చేయండి

రాష్ట్రంలోని రహదారులను హైబ్రిడ్ యాన్యుటీ మోడ్(హ్యామ్)లో అభివృద్ధి చేయాలన్న ప్రభు త్వ నిర?యాన్ని స్వాగతించడంతో పాటు హర్షిస్తున్నామని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండి యా జాతీయ ఉపాధ్యక్షుడు డీవీఎన్ రెడ్డి శనివారం సీఎం రేవంత్‌కు లేఖ రాశారు. అయితే హ్యామ్ పనుల కోసం టెండర్లను ఆహ్వానించడానికి ముందుగానే పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న కాంట్రాక్టర్ల బిల్లులను చెల్లించాలని కోరారు. గత రెండేళ్లుగా రోడ్ల మరమ్మతులు, ప్యాచ్ వర్క్‌లు, అత్యవసర పనులు చేసిన కాంట్రాక్టర్లకు సంబంధించి రూ.10 వేల నుంచి రూ.కోటి వరకు ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల్లో దాదాపు రూ.800 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.

## స్వచ్ఛాంధ్రలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్

### 41వ వార్డులో మొక్కలు నాటి, రోడ్లు శుభ్రం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. 41వ వార్డులోని వీకర్ సెక్షన్ కాలనీ ఎబినేజర్ చర్చి వద్ద ఆమె మొక్కలు నాటారు, రోడ్లను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. "స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" అనేది ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం అని, ఇది ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్దేశించినదని తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం "స్వఛ్ే ఆంధ్ర దినోత్సవం" నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. క్లస్టర్ ఇన్చార్జి జనార్ధన్ ఆచారి, 37వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర, యూనిట్ ఇంచార్జీలు, మున్సిపల్ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గంటల వ్యవధిలో ఆటోలో మరిచిపోయిన బ్యాగ్ ను కనిపెట్టి బాధితునికి అప్పగించిన నంద్యాల వన్ టౌన్ పోలీసులు.

### పోలీసులకు ఆనందంతో కృతజ్ఞతలు తెలిపిన ఫిర్యాదిదారుడు.

### వన్ టౌన్ పోలీస్ వారిని అభినందించిన ఉన్నతాధికారులు.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** నంద్యాల టౌన్ నడిగడ్డకు చెందిన షేక్ రహిమాన్ (వయస్సు: 30 సంవత్సరాలు, తండ్రి శాలు మియా 17.10.2025 తేదీ సాయంత్రం సుమారు 6.30 గంటల సమయంలో ఫిర్యాది తన కుటుంబ సభ్యులతో కలిసి కోయిలకుంట్ల వెళ్లడానికి నడిగడ్డలో ఆటో ఎక్కి ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద దిగిన తర్వాత, ఆటో వెళ్లిపోయింది. అయితే, ఆ ఆటోలో తన భార్యకు చెందిన హ్యాండ్ బ్యాగ్ మరిచిపోయారు. అందులో దాదాపు 8 తులాల బంగారు నెక్లెస్ మరియు 1 తులం మాటిలు, మొత్తం 9 తులాల బంగారు నగలు ఉన్నట్లు తెలిపారు. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే, మా ఉన్నతాధికారులకి తెలియజేసి, నేను మరియు మా క్రైమ్ టీమ్ సభ్యులు కలసి ఆర్టీసీ బస్ స్టాండ్‌లోని సీసీటీవీ కెమెరాలు అలాగే కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని కెమెరాలు పరిశీలించాము. ఫిర్యాదుదారుడు ప్రయాణించిన ఆటోను గుర్తించి, ఆ ఆటో విశ్వనగర్, నంద్యాల టౌన్ కు చెందిన మాబు హుస్సేన్ కు చెందినదని నిర్ధారించాము. తదనంతరం, ఆ ఆటోలో ఉన్న బంగారు నగల బ్యాగ్‌ను స్వాధీనం చేసుకొని సుమారు సాయంత్రం 8 గంటల సమయంలో ఫిర్యాదుదారుడు రహిమాన్ కి అప్పగించాము. ఈ సంఘటనలో వెంటనే స్పందించి, ఆటోను ట్రేస్ చేయడంలో కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్ రమణ, హెడ్ కానిస్టేబుల్ సుబ్బయ్య, అలాగే కానిస్టేబుల్స్ అమీర్ మరియు గురుశేఖర్ లను మా ఉన్నతాధికారులు అభినందించారు.ప్రయాణికులందరికీ పోలీసు శాఖ తరఫున విజ్ఞప్తి ఏమనగా, ఈ మధ్యకాలంలో బస్సుల్లో చోటు చేసుకుంటున్న దొంగతనాల దృష్ట్యా, ప్రయాణ సమయంలో మరియు దిగేటప్పుడు తమ విలువైన వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలి.ఎవరైనా అపరిచిత వ్యక్తుల పట్ల అనుమానాస్పద సమాచారము లేదా సంఘటనలు గమనించినట్లయితే, వెంటనే పోలీసు శాఖకు తెలియజేయవలసిందిగా జి. సుధాకర్ రెడ్డి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.

# గూగుల్ రాకతో విశాఖలో టెక్ విప్లవం.


### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం నవ్యాంధ్రప్రదేశ్ కు శుభపరిణామమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటన ద్వారా తెలుపుతూఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తీసుకువచ్చి హైదరాబాద్ ను ఏ విధంగా అభివృద్ధి చేశారో నేడు విశాఖపట్నంకు గూగుల్ ను తీసుకువచ్చి నవ్యంద్రాప్రదేశ్ ముఖచిత్రాని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చనున్నారు.రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా సీఎం చంద్రబాబు పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకువస్తున్నారనీ, ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలతో భేటీ అయ్యి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు సృష్టించి, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితాలను ఇస్తున్నాయని ఆమె వివరించారు.విశాఖకు గూగుల్ రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచేలా ఉందనీ, దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థల నిర్మాణానికి వేగంగా అనుమతులు, భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ ఉమ్మడి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, సమర్ధవంతమైన నాయకత్వం ఉండడంతో రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని, గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులు కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిని 16 నెలలోనే వచ్చిన పెట్టుబడులు అధికంగా రావడం జరింగిందిని అన్నారు.ఈ 16 నెలల్లో రాష్ట్రానికి రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయని, గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందనున్నాయని, యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా, వారి అభివృద్ధికి బాటలు వేసేలా, యువతను ఒక బలమైన శక్తిగా మార్చేందుకు ఇటువంటి సంస్థలను రాష్ట్రానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తీసుకువస్తున్నారని తెలిపారు.అధునాతన టెక్నాలజీని విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు అందించాలని నైపుణ్య శిక్షణ కేంద్రాలతో పాటు వచ్చే విద్య సంవత్సరం నుండి పాఠ్యాంశాల్లో ఏఐ పాఠ్యాన్ని చేర్చనున్నారని, ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీని తీసుకువచ్చి, నేడు విశాఖకు గూగుల్ ను తీసుకురావడం జరిగిందని, ఇవి రాష్ట్రాభివృద్ధికి పెద్ద ఎత్తున దోహదపడతాయని అన్నారు.హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖపట్నం కు రావడం ఆంధ్రప్రదేశ్



భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ మారనుందని, రూ.55 వేల కోట్ల పెట్టుబడితో సౌత్ ఆశియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ ను నిర్మించబోతోందనీ, ఇది రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

## బ్రెస్ట్ క్యాన్సర్‌పై ప్రతి మహిళకు అవగాహన ముఖ్యం: డా. భవాని




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** బ్రెస్ట్ క్యాన్సర్‌పై ప్రతి మహిళా అవగాహన కలిగి ఉండాలని, సకాలంలో గుర్తించి వైద్యం చేయించుకోవడం అత్యవసరమని ఒమేగా హాస్పిటల్ హెడ్ ఆఫ్ ది అంకాలజీ డాక్టర్ భవాని ఉద్ఘాటించారు. బ్రెస్ట్ క్యాన్సర్ నిశ్శబ్ద మహమ్మారి కాదని, ఇది కొత్త డయాబెటిస్‌గా మారుతోందని, దీనివల్ల మరణాల సంఖ్య పెరుగుతోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.కర్నూలులో భారతీయ ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) ఆధ్వర్యంలో 'స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్'లో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఐ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రతి మహిళ బ్రెస్ట్ క్యాన్సర్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని డా. భవాని సూచించారు.

## పర్యావరణానికి హాని కలిగించే వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పర్యావరణానికి హాని కలిగించే వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం స్వరా?ంధ్ర - స్వఛారేధ్ర కార్యక్రమంలో భాగంగా నగరం లోని ఏ క్యాంప్ మున్సిపల్ పార్క్ లో జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాయు కాలుష్యం వల్ల మానవ ఆరోగ్యం తో పాటు పర్యావరణంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందన్నారు.. అందువల్లే రాష్ట్ర ప్రభుత్వం "క్లీన్ ఎయిర్" (స్వఛమైన గాలి) అన్న థీమ్ తో ఈ వారం స్వరా?ంధ్ర - స్వఛారేధ్ర కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు



ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని కలెక్టర్ పిలుపు ఇచ్చారు. పరిశ్రమల నుండి వెలువడే వాయువులు, వాహనాల నుండి వెలువడే పొగలు, వ్యర్థాలను కాల్చడం వంటి ప్రక్రియల ద్వారా వాయు కాలుష్యం ఏర్పడుతుందని,వీటిని తగ్గించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. దగ్గరి ప్రదేశాలకు వెళ్ళడానికి కాలి నడక, సైక్లింగ్ ను అలవాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, ఇంచార్జ్ ఎస్ ఈ శేష సాయి తదితరులు పాల్గొన్నారు.

### విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ సమావేశానికి హాజరైన కోనేరు

**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 18** నందవరం విశ్వహిందూ పరిషత్ కార్యాలయం లో జరిగిన విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ సమావేశ కార్యక్రమానికి ఎమ్మిగనూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీల బేధం లేకుండా హిందూ సమాజం కోసం అందరం పనిచేయాలని మన ఐక్యత క్రమశిక్షణతో కూడుకున్నదిగా ఉండాలని చెప్పారు. ప్రతి రోజు హిందూ యువకులు గ్రామ గ్రామాన సమావేశం అవుతూ గ్రామంలో హిందు సంఘటితమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యకర్తలు ఇటీవల ఎమ్మిగనూరులో వినాయక నిమజ్జనం సందర్భంగా సిఐ శ్రీనివాసులు నిమజ్జనం నిర్వాహకులను బూటు కాళ్లతో తన్నడం పై ఇంతవరకు పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర నిరసనను వ్యక్తపరచగా ఇది కేవలం ఒక రాజకీయ అండతో జరుగుతున్న పని అని సిఐ శ్రీనివాసులు పై చర్యలు తీసుకునే వరకు ఉపేక్షించేది లేదని చట్టపరమైన అన్ని చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నామని ఇటువంటి దుశ్చర్యలు హిందువులపై మరోసారి జరిగే అవకాశం లేకుండా చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. హిందువులు సంఘటితం లేని కారణంగానే ఇటువంటి దౌర్జన్య సంఘటనలు అధికారులు చేయగలుగుతున్నారని అందుకు రాజకీయ నాయకులు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ కసిరెడ్డి ఉపేందర్రెడ్డి, మంత్రాలయం ప్రఖండ అధ్యక్షులు శ్రీ వర్ధన్ గౌడ్, ప్రఖండ జగదీష్, ప్రఖండ గోరక్ష ప్రముఖ గోవర్ధన్ నాయుడు, కండ కార్యదర్శి జిముకల రవికుమార్, కండ గోరక్ష తోట రమేష్, ఉపాధ్యక్షులు చుక్క వీరేష్, సహకార దర్శి జిముకుల గణేష్, బజరంగ్ దళ్ వినోద్, పవన్ కుమార్, దొడ్డి హేమంత్, గురజాల హనుమంతు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు..



# 'స్వర్ణఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** 'స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యమైన జీవనం' అనే లక్ష్యంతో నంద్యాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వర? ఆంధ్ర – స్వఛ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నంద్యాల నందమూరి నగర్ 37వ వార్డులో విస్తృతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, 'క్లీన్ ఎయిర్ ఏపీ – గ్రీన్ ఏపీ' నినాదంతో ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ, వాయు కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ, పట్టణంలో పచ్చదనాన్ని పెంచడానికి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. 'స్వఛ్ఛమైన గాలి ఆరోగ్యానికి వరం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా అందరూ ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించేలా చూడాలన్నారు. అనంతరం, మంత్రివర్యులు 'స్వర? ఆంధ్ర – స్వఛ్ఛఆంధ్ర' ప్రతిజ్ఞ చేయించారు, ఈ సందర్భంగా అందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు, 37వ వార్డు బూత్ ఇన్చార్జిలు నారాయణ, చందు, ఖలీల్, షబ్బీర్, క్లస్టర్ ఇంచార్జ్ గోవింద నాయుడు, కామిని మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్ శేషన్న , ఎంఈ గుర్రప్ప, పిడి వెంకట దాసు , కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, డైరెక్టర్ మునియర్ ఖలీల్, షేక్ మున్న , నాగేశ్వరరావు, నంద్యాల

జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు నందం బాబురావు, ఖాజా శంకర్, సౌభాగ్య మరియు అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట...ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళాసాధికారత కేంద్రం లో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ శిక్షణ పూర్తి చేసుకున్న యువతులకు ఆయన సర్టిఫికెట్లను అందజేశారు...ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి నిపుణులుగా తీర్చిద్దిదాలన్న సంకల్పంతో 2015లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి అనేక మంది యువతకు శిక్షణ ఇస్తే, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపి ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ను నిర్వీర్యం చేయడమే కాకుండా, నైపుణ్యాభివృద్ధి సంస్థలో భారీ కుంభకోణం జరిగిందంటూ తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబు ను అరెస్ట్ చేశారన్నారు...అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా యువతి యువకులకు ఉచిత శిక్షణలు ఇస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిపిస్తున్నారని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎన్.టీ.ఆర్ మహిళా నైపుణ్యాభివృద్ధి మరియు సాధికారత కేంద్రం జిల్లా మేనేజర్ అంజనీ భూషణ్, టీడీపీ బీ.సీ కన్వీనర్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు...

# ఆడపిల్లలకు చదువుకునే హక్కు ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ ఇవ్వాలి




## ఆడ పిల్లలకి ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందించాలి సమాజంలో ఆడపిల్ల, మగపిల్ల వాడు అనే వివక్ష ఉండకూడదు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆడపిల్లలకు చదువుకునే హక్కు ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ ఇవ్వాలన్నారు..శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన తర్వాత బాలికా విద్య ఏ విధంగా ఉంది అనే విషయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు.. అక్షరాస్యత రేటు కూడా 100% ఉండాల్సింది జిల్లాలో 56 శాతమే ఉందన్నారు.. అక్షరాస్యత రేటు 100 శాతం తీసుకొని వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ క ృషి చేయాలన్నారు.. ఆడపిల్ల పుట్టిన మగపిల్లాడు పుట్టిన ఇద్దరు సమానమేనని ఆడపిల్ల ఎప్పుడు భారం అనుకోకూడదని కలెక్టర్ పేర్కొన్నారు... కలెక్టర్ గా, శాసనసభ్యులుగా, జిల్లా అధికారులుగా ఎక్కువ శాతం ఆడపిల్లలే ఉన్నారన్నారు.. ఆడపిల్లలను బాగా చదివించడంతోపాటు పౌష్టికాహారం బాగా పెట్టాలని కలెక్టర్ తెలిపారు.. ఇళ్లల్లో కూడా ఆడపిల్ల, మగ పిల్లవాడు అనే వివక్ష ఎప్పుడు చూపించకూడదన్నారు.. తన చిన్ననాటి స్నేహితురాలు 1990 కాలంలో అమెరికాకి తన స్నేహితురాలని పంపించి చదివిపించారని ఇప్పుడు తన ఉన్నత స్థానంలో ఉందన్నారు... వారి తల్లితండ్రులు కూడా అంత దూరం ఎందుకు అని పంపించకుంటే తను ఇప్పుడు ఆ స్థానంలో ఉండేది కాదన్నారు.. అందుకే ఆడపిల్లలకు చదువుకునే హక్కు కచ్చితంగా ఇవ్వాలన్నారు.. తను ఈరోజు కలెక్టర్ గా ఉన్నాను అంటే దానికి కారణం తన తల్లిగారని చెప్పారు..చదువుకునే ఆడపిల్ల కుటుంబంలో ఉండడం వల్ల కుటుంబం బాగుపడడంతోపాటు సమాజం కూడా బాగుపడుతుందన్నారు..పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా చదువుకొని జీవితంలో రాణించాలన్నారు...విద్యార్థి దశలో ఎక్కువ సమయం చదువు మీద కేటాయించాలన్నారు... సమయాన్ని ఎపుడు కూడా వృధా చేయకూడదన్నారు.... గడిచిన సమయం మరల తిరిగి రాదన్నారు... ప్రభుత్వం విద్యార్థుల కొరకు ఉచితంగా యూనిఫాం, షూస్, బ్యాగ్, ఇస్తున్నారన్నారు.. అదే విధంగా మంచి పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని కూడా పెడుతున్నారన్నారు... తల్లితండ్రులకు పిల్లల చదువు భారం కాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది 15 వేల రూపాయలు అందించారన్నారు.. పిల్లలు ఉన్నత చదువులు చదివేందుకు గాను విద్యా లక్ష్మీ అనే కార్యక్రమం ద్వారా లక్ష రూపాయల వరకు పావలా వడ్డీతో ఇస్తున్నారన్నారు.. అమ్మాయిలు అన్ని రంగాలలో రాణించాలన్నారు... టెక్నాలజీ ని మంచి కొరకు, చదువు కొరకు వినియోగించుకోవాలని సూచించారు... విద్యార్థులు అందరూ వారు వారు అనుకుంటున్న రంగంలో స్థిరపడడానికి క ృషి చేయాలన్నారు... తల్లి తండ్రులు కూడా వారి పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.... అమ్మాయిల రక్షణ కొరకు స్త్రీ శక్తి అనే యాప్ కూడా తీసుకొని రావడం జరిగిందన్నారు... కార్యక్రమం అనంతరం నాటకం, డాన్స్ వేసిన చిన్నారులకు కలెక్టర్ పాణ్యం ఎమ్మెల్యే బహుమానాలు అందజేశారు..కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి విజయ, డీఎంహెచ్వో డా. శాంతి కళా, సిపిఓ భారతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ జుబేదాబేగం, సెక్సువలీ హరాస్మెంట్ కమిటీ చైర్ పర్సన్ మాధవి శ్యామల, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు ..

# సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

## జీఎస్టీ లబ్ధిని ప్రజలకు వివరించిన పాణ్యం శాసనసభ్యురాలు




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు సి. క్యాంప్ దగ్గర ఉన్న శౌర్య హెూండా షోరూం ఆధ్వర్యంలో నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీలో పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితా రెడ్డి పాల్గొన్నారు. జీఎస్టీ (వస్తు సేవల పన్ను) ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు జరిగిన లబ్ధిని వివరిస్తూ ఆమె ప్రజల్లో అవగాహన కల్పించారు. జీఎస్టీ పన్నుల విధానం వల్ల సామాన్య ప్రజలు పొందుతున్న ప్రయోజనాలను ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, ఆర్టీఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు. జీఎస్టీపై అవగాహన కల్పించడంలో ఈ బైక్ ర్యాలీ దోహదపడింది.



# కర్నూలు అంగన్వాడీ ప్రమోషన్ కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

## సీనియారిటీని పక్కన పెట్టి జూనియర్కు పదోన్నతి ఇవ్వడంపై అభ్యంతరం నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని అధికారులకు హైకోర్టు ఆదేశం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు మండలం, కందనతి గ్రామానికి చెందిన అంగన్వాడీ హెల్పర్ షేక్ పరహజనా దాఖలు చేసిన రిట్ పిటిషన్పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. సీనియారిటీని విస్మరించి జూనియర్ ఉద్యోగికి పదోన్నతి ఇవ్వడాన్ని హైకోర్టు తప్పుపట్టింది.జస్టిస్ నయపతి విజయ్ గారు ఈ కేసును విచారించారు. పరహజనా 2011లో అంగన్వాడీ హెల్పర్గా నియమితులయ్యారు. ఆమె 10వ తరగతి (%బూజ%) అర్హత కలిగి ఉన్నారు. అయితే, 2017లో నియమితురాలైన కొమ్ము ఆనందమ్మను సీనియారిటీని పాటించకుండా అంగన్వాడీ వర్కర్గా పదోన్నతి కల్పించారు. దీనిపై పరహజనా హైకోర్టును ఆశ్రయించారు.తన సీనియారిటీని విస్మరించి జూనియర్ ఉద్యోగికి పదోన్నతి కల్పించడం చట్టవిరుద్ధమని పిటిషనర్ వాదించారు. అయితే, పరహజనా యొక్క %బూజ% సర్టిఫికేట్ చెల్లుబాటుపై అధికారులు సందేహం వ్యక్తం చేశారు. అయితే, హైకోర్టు ఈ వాదనను తోసిపుచ్చింది. 2011లో అదే సర్టిఫికేట్ ఆధారంగా నియామకం పొందిన తర్వాత, 14 సంవత్సరాలు గడిచాక ఇప్పుడు అర్హతను ప్రశ్నించడం న్యాయం కాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో, మహిళా అభివృద్ధి మరియు బాలల సంక్షేమ శాఖ అధికారులు పరహజనా కేసును పునఃపరిశీలించాలని, ఆమె %బూజ% అర్హత ఆధారంగా అంగన్వాడీ వర్కర్గా పదోన్నతి అంశంపై నాలుగు వారాల్లోపు నిర?యం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది.

## కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసిన మండల స్పెషల్ ఆఫీసర్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 18:** బండి ఆత్మకూరు మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రహమాన్ శనివారం కస్తూరిబా పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థినిలకు సంబంధించి ఆహార పదార్థాలను స్పెషల్ ఆఫీసర్ పరిశీలించారు. కస్తూరిబా పాఠశాలలో పైకప్పు లేకపోవడంతో అసౌకర్యంగా ఉన్న పరిస్థితిని స్పెషల్ ఆఫీసర్ గుర్తించారు. కొద్దిరోజుల క్రితమే ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ద ృష్టికి స్పెషలాఫీసర్ తీసుకొని వెళ్లారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక గ్రాంట్ కింద ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయించారు. ఈ మేరకు గ్రాండ్ కింద మంజూరైన నిధులతో చేపడుతున్న పనులను కూడా ఆయన పరిశీలించారు. కస్తూరిబా పాఠశాలకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయడం వల్ల పాఠశాలలో సరైన సౌకర్యాలు కల్పించిన స్పెషల్ ఆఫీసర్ కు సిబ్బంది క ృతజ్ఞతలు తెలియజేస్తున్నారు



# జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన విజయవంతం

## అధికారులను అభినందించిన జిల్లా కలెక్టర్ ఒక అబ్బాయి చనిపోవడం బాధాకరం -జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన విజయవంతం చేశారని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులందరూ కష్టపడి పని చేశారని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను అభినందించారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరేన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ప్రధానమంత్రి పర్యటన విజయవంతం అయిన నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు బాగా చేశారని ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు అందరూ అభినందిస్తున్నారని తెలిపారు..ఇందుకోసం క ృషిచేసిన అధికారులు అందరికీ అభినందనలు అని కలెక్టర్ తెలిపారు.. సీపీఓ పీపీటీ లు బాగా చేశారని, ఆర్ అండ్ బి ఎస్ ఈ హెలిపాడ్, రోడ్ల నిర్మాణం, బారికేడింగ్ తదితర ఏర్పాట్లు బాగా చేశారని, అలాగే కర్నూలు ఆర్డీఓ బాగా సమన్వయం చేశారని, అలాగే పత్తికొండ ఆర్డీఓ, కర్నూలు అర్బన్, రూరల్, కల్లూరు తహసీల్దార్లు అకామడేషన్ కల్పించడం లో బాగా క ృషి చేశారని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఆర్టీసీ ఆర్ఎం, డిటిసి లు బస్సులు ఏర్పాటు చేయడం లో మంచి చర్యలు తీసుకున్నారని, అలాగే డిఆర్వో కూడా నిరంతరం అందుబాటు లో ఉండి ఎప్పటికప్పుడు అధికారులకు విధులు కేటాయిస్తూ ప్రొసీడింగ్స్ ఇచ్చారని, డిపివో పారిశుధ్యం బాగా నిర్వహించారని కలెక్టర్ అభినందించారు. అలాగే పార్కింగ్ ఇంచార్జి లు హౌసింగ్ పిడి, ఇరిగేషన్ ఎస్ ఈ, హంద్రీనీవా ఎస్ ఈ, పంచాయతీరాజ్ ఎస్ ఈ, డిఇఓ, ఏపీఎస్పి డీసీఎల్, మున్సిపల్ కమిషనర్లు, ఐ అండ్ పి ఆర్, డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఐఏఎస్ అధికారులకు నియమించిన లైజన్ ఆఫీసర్లు అందరూ బాగా పని చేశారని కలెక్టర్ అధికారులందర్నీ అభినందించారు.ప్రధానమంత్రి పర్యటన ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ వీర పాండియన్ మంచిగా మార్గదర్శకత్వం చేశారని కలెక్టర్ పేర్కొన్నారు. **ఒక అబ్బాయి చనిపోవడం బాధాకరం**పర్యటన లో ఒక అబ్బాయి చనిపోవడం బాధాకరం అని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సంఘటన దురద ృష్టకరం అని, ఇలా జరిగి ఉండకూడదని బాధను వ్యక్తం చేశారు. సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు..



# డిగ్రీ కళాశాలలో లైబ్రరీ ఏర్పాటు



**పాణ్యం,అక్టోబర్ 18, పల్లె వెలుగు:** మండల కేంద్రంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు,అధ్యాపకుల సహకారంతో ఏర్పాటు చేసిన లైబ్రరీ నీ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా శనివారం ఘనంగా ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపాల్ శోభా రాణి క ృషి ఫలితంగా లైబ్రరీ ఏర్పాటుకు 500 పుస్తకాలు సుమారు 80 వేల రూపాయలు విలువ చేసే పుస్తకాలను విరాళాలుగా సేకరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కోటయ్య ,కళాశాల ప్రిన్సిపాల్ పివి రామన్, హై స్కూల్ హెడ్మాస్టర్ వెంకట రాములు నాయక్,డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకులు వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తదనంతరం మొక్కలు నాటించడం, జీఎస్టీ కార్యక్రమల పై విద్యార్థులకు అవగాహన నిర్వహించి పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు అని శోభారాణి పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు ఫారిదా, రమేష్,నరేష్ ,భాస్కర్, ఎన్ఎస్ యుఐ జిల్లా కార్యదర్శి బత్తిని ప్రతాప్, వేణు,రాజు,పాల్గొన్నారు.

# చిట్యాల ఘటనపై వైఎస్సార్పీ ఆగ్రహం: ఎస్పీకి ఫిర్యాదు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు వెళ్తున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మను క ృష?గిరి మండలం చిట్యాలలో టీడీపీ నాయకులు అడ్డుకోవడంపై వైఎస్సార్పీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కర్నూలు జిల్లా వైఎస్సార్పీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడారు.జిల్లా అధ్యక్షులు ఎస్.వి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాలను ప్రేరేపించడం మంచి పద్ధతి కాదని, ఇలాంటి చర్యలకు ఎవరూ భయపడరని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ.. తన భర్తను చంపినట్లే, తమను కూడా అంతం చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఒక మహిళ అని చూడకుండా కారుపై దాడి చేసి, మరిది కారు అద్దాలు పగలగొట్టడం దుర్మార్గమన్నారు. కర్నూల్ మేయర్ బి.వై. రామయ్య మాట్లాడుతూ.. దాడులు, కారు అద్దాలు పగలగొట్టడం మంచి సంస్క ృతి కాదన్నారు. రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి క ృష?గిరి మండలంలో ఫ్యాక్షన్ రాజకీయాలు చేస్తున్నారని, ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. అనంతరం, వైఎస్సార్పీ నాయకులు ఎస్పీ విక్రాంత్ పాటిల్ను కలిసి గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని, గొడవలు స ృష్టించే వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# బాధితులకు చెక్కును పంపిణీ,,





## ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 18** ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని నందవరం మండలంలోని పలు గ్రామాల బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అందజేశారు. మొత్తం 16 మందికి గాను రూ. 8,53,968 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. షేక్ షానవాజ్ - %=ం%. 115000 - నాగలదిన్నె, నందవరంబిజి. సురేంద్ర రెడ్డి %ూ/ూ% జి రంగ రెడ్డి - %=ం%. 109660 - గురజాల (వి), నందవరంబి- ?కురువ శ్రావణి %ఔ/ూ ఖ% రామాంజినేయులు - %=ం%. 86180 - కనకవీడు పేట, నందవరం- ?జంగం వేంకటేశ్వర్లు %జ/ూ జీ% పార్వతి - %=ం%. 71409 - గౌడ్ల వీధి, నందవరం- ?వడ్డే హేమరాజు %ూ/ూ ఎ% చిన్నన్న - %=ం%. 38541 - వడ్డే స్ట్రీట్, నందవరం- ?పాతికే చిన్న వీరేష్ %ూ/ూ% పి ఈరన్న రావు - %=ం%. 15000 - నాగలదిన్నె, నందవరన్- ?మంత పొంపయ్య %ూ/ూ వీ% రామలింగప్ప - %=ం%. 26084 - మాల వీధి, నందవరం- ?కె. సోమేశ్వరమ్మ %ఔ/ూ-ూ% రాఘవరెడ్డి - %=ం%. 36327 - కనకవీడు, నందవరం- కాసిం బీ - %=ం%. 35000 - మక్కరి వీధి, నందవరం - ?గుర్రేవోల శంకర్ రెడ్డి %ూ/ూ% భీమి రెడ్డి - %=ం%. 38000 - టి సుమలగూడూర్ - ?పి. పద్మరాగం యోహాన్ తో - %=ం%. 27114 - నది కైరవడి, నందవరం- ?జోగి సరోజా %ఔ/ూ జీ% పులికొండ - %=ం%. 20524 - హాస్టల్ వీధి, నందవరం- ?కుమ్మరి చంద్ర %ూ/ూ% పెద్ద కాసిం అన్న %జ/ూ ఖ% సువర? - %=ం%. 35000 - మెయిన్ రోడ్, నందవరం- ?సప్పోగు ప్రవీణ కుమారి %ణ/శీ% మాద్రి అమ్ములు - %=ం%. 15000 - మాచపురం గ్రామం, నందవరంఇ. సుధాకర్ - %=ం%. 53289 - బిసికాలనీ, నందవరంబికొమ్ము యోహాను స/ఆఫ్ కె డేవిడ్ - %=ం%. 131840 - కనకవీడు (వి), నందవరంబి ఇప్పటి వరకు 122 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ 1 కోటి 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల నాయకులు నందవరం మండల నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు, మండల అధ్యక్షులు కాశీం వలి, సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్, డబ్బా ఈరన్న, టిడిపి నాయకులు పాల్గొన్నారు

# వాయు కాలుష్యాన్ని నియంత్రించండి

## -పోరుమామిళ్లలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర




**పోరుమామిళ్ల.అక్టోబర్ 18( పల్లె వెలుగు)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వఛ్ఛాంధ్ర - స్వరా?ంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ, రంగసముద్రం పంచాయతీ సంయుక్త ఆధ్వర్యంలో వాయు కాలుష్యాన్ని నియంత్రించే దిశగా స్వఛ్ఛాంధ్ర - స్వరా?ంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కాలుష్యం లేని వాతావరణం కోసం కృషి చేస్తామని, నా దేశాన్ని వాతావరణ కాలుష్య కోరల నుంచి రక్షించుకుంటామని విద్యార్థులు, అధికారులు, ప్రజలు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం పోరుమామిళ్ల పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు కాలుష్యం లేని వాతావరణం సృష్టించే దిశగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సైకిల్ ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ వెంకటయ్య, రంగసముద్రం పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ కార్యదర్శి రాజనాల చిన్న ఓబులేసు మాట్లాడుతూ... రాబోయే కాలము వాయు కాలుష్యంలో చిక్కుకొని మనిషి మనుగడ ప్రశ్నార్థకంగా తయారయ్యే పరిస్థితి నెలకొందని, కాబట్టి ప్రతి ఒక్కరూ వాయు కాలుష్యాన్ని నియంత్రించి, స్వఛ్ఛమైన వాతావరణాన్ని పెంపొందించే దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సాధ్యమైనంతవరకు మోటార్ సైకిల్ మీద ఒక్కరుగా ప్రయాణించడం తగ్గించాలని అన్నారు. సైకిళ్ళను, ఎలక్ట్రిక్ వాహనాలను, బ్యాటరీ వాహనాలను ఎక్కువగా వాడుకలోకి తీసుకురావాలని, తద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి స్వఛ్ఛమైన గాలిని అందించేందుకు వీలుపడుతుంది అన్నారు. విరివిగా చెట్లను పెంచాలని, సోలార్ విద్యుత్ వినియోగం పెంచాలని అన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకొని భవిష్యత్ తరాలకు స్వఛ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలి అన్నారు.

# బద్వేల్‌లో స్వచ్ఛ గాలి కోసం సైకిల్ ర్యాలీ



**బద్వేల్, అక్టోబర్ 18: (పల్లె వెలుగు)**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "స్వేఛ్ఛాంధ్ర - స్వరా?ంధ్ర" కార్యక్రమం లో భాగంగా బద్వేల్ పట్టణంలో క్లీన్ ఎయిర్ (స్వఛ్ఛగాలి) కార్యక్రమాన్ని శనివారం ఆర్డీవో చంద్రమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణం నుండి ప్రధాన రహదారుల వెంట సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ప్రజల్లో గాలి కాలుష్య నివారణపై అవగాహన కల్పించడం, ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించడం, పరిశ్రమల్లో స్వఛ్ఛమైన ఉత్పత్తి విధానాలను అవలంబించాలనే సందేశాన్ని అందించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ రూరల్ మరియు అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది, వివిధ ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ ః "ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలి. గాలి కాలుష్యం తగ్గించడంలో చిన్న చర్యలు కూడా గొప్ప ఫలితాలు ఇస్తాయి" అని అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పర్యావరణ హిత కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# బుద్ధి వికాసానికి ఉపయోగపడేవి సద్గ్రంథాలు

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే



**కర్నూలు . అక్టోబర్ 18. (పల్లె వెలుగు ):**మానవుడికి దేహ వికాసంతో పాటు బుద్ధి వికాసం కూడా ఎంతో అవసరమని, అటువంటి బుద్ధి వికాసాన్ని కలిగించే సద్గ్రంథాలు మనకు మహర్షులు ఎన్నెన్నో అందించారని వాటిని అధ్యయనం చేయడం వల్ల ఎళీళీషుల ఎళీళీణం కొంతైనా తీర్చుకున్న వారమవుతామని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం, ఉప్పలపాడు గ్రామంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ గౌరవాధ్యక్షులు, ఎ. నాగన్న, ఆలయకమిటీ అధ్యక్షులు అయ్యస్వామి, సేవకులు అయ్యన్న, లలితమ్మతో పాటు స్థానిక భక్తాదులు పాల్గొన్నారు.




# జగన్నాధపురం గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు...



**కోటనందూరు చీఫ్ బ్యూరో (కాకినాడ జిల్లా), అక్టోబర్ 18 పల్లె వెలుగు** పంటల సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయని, రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోయి, మానవ,జంతు వాలికి ముప్పు కలిగి, పర్యావరణ కాలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ మార్కెట్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ రామకృష? తెలిపారు. కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం జగన్నాధపురం గ్రామంలో శనివారం రైతులకు అవగాహన కల్పించేందుకు "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" " కంపెనీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష? మాట్లాడుతూ తమ సంస్థ క్షేత్రస్థాయిలో రైతులకు రసాయనిక ఎరువుల వాడకంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నదని ఆయన వివరించారు. రైతులు పంటలు పండించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలను గురించి ఆయన వివరించారు. ఎరువులను ఏ విధంగా వేయాలి, పురుగుమందులు ఏ దశలో వాడాలి అనే అంశాలపై విపులంగా చర్చించారు. అలాగే వ్యయాన్ని తగ్గించుకోవడం, అధిక దిగుబడులు సాధించడం, పంటలను రోగాలు మరియు తెగుళ్ల నుండి రక్షించడం వంటి విషయాలపై రైతులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు తమ సందేహాలను నిపుణులతో చర్చించుకొని, భవిష్యత్తు సాగులో ఉపయోగపడే విలువైన సూచనలు అందుకున్నారు. ఈ రైతు సదస్సులో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ జి .దుర్గా మనోహర్ గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయిలోచెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షలు విజయవంతం.



**కాశి నాయన అక్టోబర్ 18 (పల్లె వెలుగు)** కాశీనాయన మండలం నందు జన విజ్ఞాన వేదిక లో భాగంగా శనివారం పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్స్ పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. మండలం నుంచి దాదాపు నాలుగు వందల మంది ఈ ప్రతిభ పోటీ పరీక్షలో పాల్గొన్నారు. పోటీ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొని సైన్స్ పరిజ్ఞానాన్ని ,శాస్త్ర విజ్ఞానాన్ని ,నేర్చుకోవాలని మండల కార్యదర్శి జీ.వీ. చంద్రశేఖర్ ఆచారి పేర్కొన్నారు. ఈ పరీక్షల నిర్వహణలో సహకరించిన ఉపాధ్యాయులందరికీ మండల కార్యదర్శి జి.వి. చంద్రశేఖర్ ఆచారి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# ఘనంగా షటిల్ బ్యాడ్మింటన్ మెన్స్ ఉమెన్స్ పోటీలు

**నంద్యాల బ్యూరో. అక్టోబర్ 18. (పల్లె వెలుగు ):**రామకృష? డిగ్రీ కళాశాల నందు శుక్రవారం నాడు ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ షటిల్ బ్యాడ్మింటన్ మెన్స్ ఉమెన్స్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి రామకృషా?రెడ్డి , కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి , డీన్ ఆఫ్ అకాడమిక్స్ ప్రగతి రెడ్డి ,డాక్టర్ కె.వి శివ కిషోర్ ( సెక్రటరీ ఆఫ్ స్పోర్ట్స్ అడ్వైసరీ బోర్డు), శ్రీనివాస్ (గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్), ప్రకాష్ (పి ఈ డి ఉస్మానియా కాలేజ్ ), నాగార్జున (పి ఈ డి, కోచ్), ఇదృస్ (పి ఈ డి) మరియు షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో పాల్గొంటున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో ఉస్మానియా కాలేజ్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, రాయలసీమ యూనివర్సిటీ డిగ్రీ కాలేజ్ (కర్నూల్), రామకృష? డిగ్రీ కాలేజ్ (నంద్యాల) ,ఇలా 9 కాలేజ్ విద్యార్థులు ఈ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో పాల్గొన్నారు.కళాశాల డైరెక్టర్ జి. ఏమైంది రెడ్డి మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి నా అభినందనలు, గెలుపు ఓటమి అనేది మనకు ముఖ్యం కాదు, పాల్గొనడం ముఖ్యం. ఇంటర్ కాలేజి టోర్నమెంట్ అనేది కేవలం మీకు ఒక కామా లాంటి ది మాత్రమే ఇది ఫుల్ స్టాప్ కాదు, ఈ టోర్నమెంట్స్ ఈరోజు తోనే ముగింపు కాదు ఇంకా ఇలాంటి టోర్నమెంట్ ఎన్నో జరుగుతాయి, మీరు నిరుత్సాహపడకుండా ఇంకా వాటిలో కూడా పాల్గొని మీ ప్రతిభను చూపించుకోండి. అలాగే క్రీడలు అనేవి ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమైనవి. మీరు మీ రోజులో మొబైల్ కి కేటాయించే సమయాన్ని ఇటువంటి క్రీడల పైన చూపిస్తే మీకు మీ జ్ఞాపకశక్తి మరియు మీ శరీరం ఫిట్నెస్ గా కూడా ఉంటుంది. అలాగే ఈరోజు జరిగిన టోర్నమెంట్లో మెన్స్ అండ్ ఉమెన్స్ శ్రీ రామకృష? డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయం సాధించడం నాకు మరియు మా కళాశాల కి ఎంతో ఆనందంగా, గత 12 సంవత్సరాల గా మెన్స్ టోర్నమెంట్లో మరియు 10 సంవత్సరాలుగా ఉమెన్స్ టోర్నమెంట్ లో శ్రీ రామకృష? డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయాన్ని సాధించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది ఇలాగే అందరూ వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వచ్చి క్రీడలలో పాల్గొంటూ వారిని నైపుణ్యాన్ని చూపించాలని తెలియజేశారు.



# పోరుమామిళ్లలో ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా. సుధమ్మ నేతృత్వంలో కీలక సమావేశం

**పోరుమామిళ్ల, అక్టోబర్ 18: (పల్లె వెలుగు)** రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష‘మైన సంస్థాగత నిర్మాణం దిశగా ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలో పోరుమామిళ్ల వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా. సుధమ్మ ఆధ్వర్యంలో మండల, పార్టీ ప్రధాన నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచించిన ఆదేశాల మేరకు ప్రతి మండల, గ్రామ, బూత్ స్థాయిలో పార్టీ కమిటీల పునర్నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువగా పార్టీ పనిచేసే విధంగా బలోపేత చర్యలు చేపట్టాలని, ప్రజా సమస్యలపై పటిష్టంగా స్పందించి పార్టీ బలం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు.ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలమైన సంస్థాగత నిర్మాణం ద్వారానే ప్రజా నమ్మకం పెరుగుతుంది. ప్రతి స్థాయి నాయకుడు ప్రజలతో అనుబంధం పెంచుకోవాలి. క్రమశిక్షణ, నిబద్ధతతో ముందుకు సాగితేనే ఎన్నికల్లో విజయపథం ఖాయం" అని అన్నారు.ఎమ్మెల్యే డా. సుధమ్మ మాట్లాడుతూ ప్రజలకు చేరువగా ఉండే నాయకత్వం, గ్రామస్థాయిలో చురుకైన కమిటీలు ఇవే పార్టీ భవిష్యత్తు విజయానికి పునాదులు" అని వివరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి, మండల అధ్యక్షులు సుదర్శన్, సీఎం భాష, రామకృషా?రెడ్డి, రవిచంద్ర రెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు పంగా గురివి రెడ్డి, రామ సుబ్బారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రాళ్లపల్లి నరసింహులు, గాజులపల్లి రవిచంద్ర రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నందవరం మండలంలోని ఉన్న ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి,,,,,

## ఆర్ ఏ వి ఎఫ్ నాయకులు ఎమ్మార్వో కి వినతి,,,,,

**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 18** నందవరం లోనే తహసిల్దార్ కార్యాలయంలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో తాసిల్దార్ శ్రీనివాసులు కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కృష? మాట్లాడుతూనందవరం మండల పరిధిలో ఉన్న సరస్వతి రెయిన్బో జీనియస్ పబ్లిక్ స్కూల్ ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ స్కూల్ లోనే బుక్స్ బట్టలు షూస్ అమ్ముతూ వ్యాపార సముదాయంగా మార్చారని ఆవేదన వ్యక్తంచేశారు అలాగే అడ్మిషన్ ఫీజు పేరుతో సైతం అధిక ఫీజులు వసూలు చేస్తూ మరియు చెట్ల కింద చదువులు బోధిస్తూ కనీస మౌలిక వసతుల ప్రమాణాలు కూడా పాటించకుండా ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన నిర్వహిస్తున్నారని వారు అన్నారు ఇకనైనా అధికారులు స్పందించి ఇలాంటి పాఠశాలలను సీజ్ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు



# మహానందిలో ఈనెల 22 నుండి కార్తీకమాసోత్సవాలు..

**కార్తీకమాసంలో భక్తులకు నిరంతర దర్శనాలు..**
**ప్రతి కార్తీక సోమవారం జలహారతి కార్యక్రమం..**
**18వ తేదీ క్షేత్రంలో లక్ష బిల్వార్చన..**
**19వ తేదీ లక్ష కుంకుమార్చన..**
**ఆలయ ఈవో ఎన్ .శ్రీనివాస రెడ్డి..**
**క్షేత్రంలో ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక నిఘా..**
**ఎస్సై. ఎన్. రామ్మోహన్ రెడ్డి ...**

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో అక్టోబర్ నెల 22వ తేదీ నుండి నవంబర్ 20వ తేదీ వరకు కార్తీక మాసోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం దేవస్థానం కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈవో మాట్లాడుతూ.. కార్తీక మాస ఉత్సవాలలో పాల్గొనే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కార్తీకమాసంలో భక్తులకు ఉదయం నాలుగు గంటల 30 నిమిషాల నుండి రాత్రి 10:30 వరకు నిరంతర దర్శనాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తుల వాహనాలు పార్కింగ్ చేసుకొనుటకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించి లైటింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. క్యూలైన్లలో దర్శనాల కోసం వేచి ఉండే భక్తుల కోసం తెల్లవారుజామున 4:30 నుండి 8 గంటల వరకు పాలు, ఎనిమిది గంటల నుండి 12:30 వరకు ఉచిత ప్రసాద వితరణ, బిస్కెట్,త్రాగునీరు ఏర్పాట్లు చేశామన్నారు. క్షేత్రంలో ఆది, సోమవారాలతో పాటు కార్తీక పౌర?మికి భక్తుల రద్దీ ద ృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు ప్రత్యేక శానిటేషన్, సిబ్బందిచే ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ మాసంలో ప్రతి సోమవారం సాయంత్రం గంగా జల హారతి కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. భక్తుల కోసం ప్రతిరోజు మధ్యాహ్న 12:30 నిమిషాల నుండి నాలుగు గంటల వరకు పరిమితి లేకుండా ఉచిత నిత్యాన్న ప్రసాద వితరణ చేయడం జరుగుతుందన్నారు.ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు విశ్రాంతి కొరకు పోచా విశ్రాంతిభవనం నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు. నవంబర్ 18వ తేదీ క్షేత్రంలో లక్ష బిల్వార్చన, 19వ తేదీ లక్ష కుంకుమార్చన శాంతి కల్యాణం దాతలచే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కార్తీక మాసంలో క్షేత్రానికి వచ్చే భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.ప్రత్యేక పోలీస్ సిబ్బందిచే క్షేత్రం అంతయు నిఘా ఏర్పాట్లు చేయబోతున్నామన్నారు. ఈ సమావేశంలో ఆలయ ఏఈవో వై. మధు, ఆలయ పర్యవేక్షకులు నాగ మల్లయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బలిజ లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**ఆదోని బలిజ సంక్షేమం సంగం నాయకులు.**



ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 18 నెల్లూరు జిల్లా కండకూరు గ్రామం లో జరిగిన కాపు బలిజ యువకుడు తిరుమల శెట్టి లక్ష్మీ నాయుడు హత్యను ఆదోని బలిజ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తూ ఆదోని సబ్ కలెక్టర్ మెమోరాండం ఇస్తూ తిరుమల శెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి రెండు కోట్ల రూపాయలను పెంచవలసిందిగా అలాగే ఆ కుటుంబంలో ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్ చంద్రశేఖర్ న్యాయవాది లోకేష్ కుమార్ పెద్దలు బండి బసవరాజు మెట్ల రాధాక ృష?న్ అన్న హోల్వి సిద్ధప్ప నెల్లిబండ రాజశేఖర్ రేణు వర్మ మరియు కడిమెట్ల వెంకటేష్ పాల్గొన్నారు.

## బాలకాడమీ పాఠశాలలో ఘనంగా దీపావళి సంబరాలు.





పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని స్థానిక బాల్ అకాడమీ పాఠశాలలో ఘనముగా దీపావళి సంబరాలు నిర్వహించారు. బాల అకాడమీలో కన్నుల పండుగగా దీపావళి పండుగ సాగింది. వెలుగులతోపాటు సంతోషాలను పంచే పండుగ దీపావళి. ఒక దీపం చీకటిని తరిమేస్తుంది.ఒక జ్ఞానం మనసుని మారుస్తుంది. వెలుగును పంచితే చీకటి తొలుగుతుంది. జ్ఞానం పంచితే ప్రపంచం మారుతుంది. దీపావళి పండుగ సందర్భంగా దీపాలతో పూలతో అందమైన రంగవల్లులతో పాఠశాల ప్రాంగణం అంతా అందంగా అలంకరించబడింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. మాధవి లత , కరస్పాండెంట్ సర్ ఏం రవీంద్రనాథ్ లక్ష్మీ పూజతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రసంగాలు,గీతాలు, న ృత్యాలతో పాల్గొని పండుగ వాతావరణం మరింత అందంగా మార్చారు .ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మేడం మాధవి లత మాట్లాడుతూ దీపావళి చెడుపై మంచి సాధించిన విజయమని, విద్యతోఅన్ని సాధించవచ్చు అని దుర్మార్గుడైన నరకాసురుడిని తల్లి అయిన భూదేవి సత్యభామ రూపంలో వధించిందని చివరికి అధర్మంపై ధర్మమే విజయం సాధిస్తుందని, ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులను ,సంతోషాలను నింపాలని సందేశం ఇచ్చారు. బాల అకాడమీలో 8వ తరగతి చదువుతున్న బి.సత్య వైష?వి వెంకటేశ్వర స్వామి వేషధారణతో వచ్చి అష్ట లక్ష్మలతోకోలాటం చేయడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు దీపాలు వెలిగించి టపాసులు కాల్చి దీపావళి సంబరాలు జరుపుకున్నారు.

# శిరివెళ్ళలో స్వర్ణ ఆంధ్ర - స్వేచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**జనసేన పార్టీ నాయకులు:**
**పెసరాయి చాంద్ బాషా:**

శిరివెళ్ళ: పల్లె వెలుగు - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం స్వరా?ంధ్ర స్వఛ్ఛాంధ్ర ఈ కార్యక్రమం ప్రతి నెలలో మూడవ శనివారం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే ఈ శనివారం యందు క్లీన్ ఏయిర్ అనగా స్వఛ్ఛమైన గాలి పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పౌరులలో వాయు కాలుష్యము మరియు సంబంధిత ఆరోగ్య సమస్యలు తగ్గించాడానికి సమాజ స్థాయి చర్యలను ప్రోత్సహించే వాటిపై అవగాహన పెంపొందించుకోవాలి అని సూచించారు.అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కను నాటారు.పంచాయతీ సెక్రటరీ అశ్విని కుమార్ గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా - ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, స్పెషల్ ఆఫీసర్ జిల్లా పిడి డ్వామా సూర్య నారాయణ , జనసేన పార్టీ నాయకులు పెసరాయి చాంద్ బాషా, వార్డు మెంబర్ ముల్లా అన్వర్ బాషా మరియు ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.





## నిబంధనలకు విరుద్ధంగా పటాకులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం - సిఐ శ్రీనివాసులు



పోరుమామిళ్ల, అక్టోబర్ 18( పల్లెవెలుగు) దీపావళి పండుగ సందర్భంగా పోరుమామిళ్ల సిఐ శ్రీనివాసులు ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే షాపుల యజమానులకు, ప్రజలకు నిబంధనలు, సూచనలు చేశారు. లైసెన్స్ లేకుండా టపాకాయలు అమ్మితే కేసులు నమోదు చేస్తామన్నారు. నిర?యించిన ప్రదేశాల్లోనే స్టాల్లు ఏర్పాటు చేసుకోవాలని, ఇళ్లల్లో, నివాస ప్రదేశాల వద్ద పటాకులు అమ్మరాదని అన్నారు. నాణ్యత లేని లేదా నకిలీ పటాకులు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. స్టాళ్ల వద్ద ఫైర్ ఎక్స్టింగ్విస్టర్, నీటి బకెట్లు, ఇసుక బస్తాలు తప్పనిసరిగా ఉంచాలి అన్నారు. టపాసుల ప్యాకెట్లపై తయారీదారు పేరు, ఎమ్ ఆర్ పి, సేఫ్టీ సూచనలు తప్పక ఉండాలి అన్నారు. షాపుల్లో చిన్న పిల్లలతో పని చేయించడం నేరం అన్నారు. వినియోగదారులకు కూడా సిఐ శ్రీనివాసులు కొన్ని సూచనలు చేశారు. లైసెన్స్ ఉన్న దుకాణాల నుండి మాత్రమే పటాకులు కొనుగోలు చేయాలని, పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పటాకులు కాల్చాలి అన్నారు. టపాసులు కాల్చేటప్పుడు నీటి బకెట్, ఇసుక దగ్గర ఉంచుకోవాలని, కాటన్ బట్టలు ధరించాలని, రోడ్లపై, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో పటాకులు కాల్చకూడదు అని తెలిపారు. జంతువులు, ఆసుపత్రులు, పాఠశాలలు వద్ద కాల్చకుండా జాగ్రత్త పడాలి అన్నారు. ప్రజలందరూ సురక్షితంగా, ఆనందంగా దీపావళి జరుపుకోవాలని సిఐ శ్రీనివాసులు ఆకాంక్షించారు.

## తక్షణమే సమస్యలు పరిష్కరించాలి: మంత్రి ఎన్ఎండి ఫరూక్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల 38వ వార్డులో నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి, వాటి పరిష్కారానికి వేదికగా ఈ ప్రజా దర్బార్ నిర్వహించబడిందన్నారు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివిధ సమస్యలతో వచ్చిన స్థానికుల నుండి అర్జీలను స్వయంగా స్వీకరించారు. విద్యుత్, పారిశుధ్యం, నీటి సరఫరా వంటి పలు రకాల సమస్యలను ప్రజలు మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. స్వీకరించిన అర్జీలకు సంబంధించి, ఆయా శాఖల అధికారులకు తక్షణమే సమస్యలను పరిష్కరించాలని, పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 38 వార్డు టిడిపి తాటికొండ బుగ్గ రాముడు , మరాఠీ సూరి, మహేష్, గోవిందు నాయుడు , కామిని మల్లికార్జున, షేక్ మున్న , నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ గుర్రప్ప, పిడి వెంకట దాస్, కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, నంద్యాల లీగల్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు నందం బాబురావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఇన్చార్జి సబ్ కలెక్టర్ గా తోట అజయ్ కుమార్



ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 18 ఆదోని ఇన్చార్జి సబ్ కలెక్టర్ తోట అజయ్ కుమార్ నియామకం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు హెచ్ ఎన్ ఎస్ ఎస్ (హంద్రీనీవా సుజల స్రవంతి) యూనిట్ ఫోర్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న తోట అజయ్ కుమార్ ఆదోని ఇన్చార్జి సబ్ కలెక్టర్ గా శనివారం బాధ్యతలు చేపట్టారు.

## నందీశ్వరునికి ప్రదోషకాల పూజలు..



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన నందీశ్వరుడికి ప్రదోషకాలంలో అభిషేకం, అర్చన, పూజలు ఆలయ అధికారులచే వేద పండితులు వైభవంగా నిర్వహించారు. శనివారం ఆశ్వీయుజ బహుళ త్రయోదశి,మహాప్రదోషం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. ముందుగా వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మ, అర్చకులు రాజమాణిక్య శర్మ లు వేద మంత్రాలతో పీఠార్చన, గణపతిపూజ, పుణ్యహావాచనం, అంగపూజ, ద్రవ్యపూజల అనంతరం పంచామ ృతంతోపాటు వివిధ సుగంధ ద్రవ్యాలతో, అభిషేకాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## గ్రామీణ నీటి సరఫరా పునరుద్ధరణ.

**లక్కాకుల చంద్ర సర్పంచ్ -**
**ఈఓ అశ్విన్ కుమార్**



శిరివెళ్ళ : పల్లె వెలుగు - మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గ్రామీణ నీటి సరఫరా పైపులైన్ మరమ్మత్తులకు గురి కావడంతో శిరివెళ్ళ మేజర్ పంచాయతీ సర్పంచ్ లక్కాకుల చంద్ర, మరియు ఈవో అశ్విని కుమార్ తక్షణమే స్పందించారు. కాలనీ ప్రజలకు నీటి కొరత నీటి ఎద్దడి తలెత్తకుండా వేగవంతంగా పనులు చేయాలని సర్పంచ్ మరియు ఈవో ఆదేశించారు. శిరివెళ్ళ మేజర్ పంచాయతీ వాటర్ మ్యాన్ గోపాల్ ఆధ్వర్యంలో పలువురు వర్కర్ల ద్వారా మరమత్తులకు గురైన పైపులైను గుర్తించి వెలికి తీసి పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. అనంతరం గ్రామీణ నీటి సరఫరా పూర్తి కావడంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# నంద్యాల "శ్రీ త్యాగరాజ స్వామి" దేవస్థానం నందు ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు..!



## -ముఖ్యఅతిథిగా ఉమ్మడి కర్నూలు జిల్లా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్.

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 18.** స్థానిక నంద్యాల పట్టణంలోని "శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి" దేవస్థానం నందు నాయి బ్రాహ్మణ మూలపురుషుడు శ్రీ ధన్వంతరి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి కర్నూలు జిల్లా నాయి బ్రాహ్మణ వెలేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ విచ్చేశారు. శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత త్యాగరాజస్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఊడుమాల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు, మల్లుగాళ్ల విజయలక్ష్మి వారి ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి సందరరేగా ధన్వంతరి స్వామికి అభిషేకం, అర్చనలు, హోమ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అన్ని రంగాల్లోనూ రాణించాలని, ప్రభుత్వం కూడా నాయి బ్రాహ్మణుల అభివ ృద్ధికి క ృషి చేస్తుందని తెలిపారు. ఆదరణ పథకం ద్వారా లోన్ కు అప్లై చేసుకున్న నాయి బ్రాహ్మణులకు బీసీ కార్పొరేషన్ తరపున కావలసిన కుర్చీ తదితర పరికరాలు అందజేస్తుందని, మరియు ఉచితంగా 200 యూనిట్ల వరకు కరెంటు ఇస్తున్నారని, భజన మండలి, మరియు కళ్యాణకట్టలో నాయి బ్రాహ్మణ సోదరులకు 20 వేల నుంచి 25 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, చంద్రబాబు నాయుడు చొరువతో తిరుపతి, శ్రీశైలం దేవస్థానంలో పాలకమండలి సభ్యులుగా నాయి బ్రాహ్మణులు ఉండాలని హక్కు కల్పించి జీవో ఇచ్చింది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమని ఈ సందరరేగా గుర్తు చేశారు. అంతేకాకుండా ధన్వంతరి జయంతిని ప్రభుత్వం తరపున నిర్వహించాలని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు వినతి పత్రం అందజేశారని తెలిపారు. ఈ సందరరేగా మల్లుగాళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ధన్వంతరి గురించి ఇప్పటితరంలో చాలా మందికి తెలియదని, ఈ ధన్వంతరి ప్రస్తావన మన ప్రాచీన గ్రంథాల్లో, ధార్మిక ప్రచారాల్లో, వ్యావహారిక కథలతో పాటు అనేక సందరాల్లో వినిపిస్తుంది. హిందూ మత విశ్వాసాల ప్రకారం, ధన్వంతరి అంటే ఆరోగ్య దేవత. సాగర మథనం తర్వాత ధన్వంతరి స్వామి ఒక చేతిలో అమ ృత భాండాన్ని, మరో చేతిలో శంఖాన్ని, ఇంకో చేతిలో చక్రాన్ని, ఇంకో చేతిలో జలౌకా ధరించి దర్శనమిచ్చినట్లు పురాణాలలో పేర్కొనబడిందన్నారు. పురాణాల ప్రకారం, దేవతలు, రాక్షసులు సాగర మథనం చేస్తున్నప్పుడు త్రయోదశి రోజున విష?వు ధన్వంతరి అవతారంలో అమ ృత కలశాన్ని పట్టుకుని కనిపించాడు. అదే రోజున ధన్వంతరి పుట్టినరోజుగా



భావిస్తారు. అప్పటినుంచి ప్రతి ఏటా ధన్వంతరి జయంతి సందరరేగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని త్యాగరాజస్వామి దేవస్థానం నందు ఆయుష్ శాఖ నంద్యాల మరియు ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించి కీళ్లనొప్పులు, నడుము నొప్పులు, మెడ నొప్పి, గ్యాస్ ట్రబుల్ తదితర వ్యాధులకు ఉత్తముగా ఆయుర్వేద మందులను డా.యశోదర సీనియర్ మెడికల్ ఆఫీసర్, డా.సుబ్రహ్మణ్యం, నాగరాజు సిబ్బంది ఉచిత ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. అనంతరం నంద్యాల జిల్లాలో వైద్య రంగంలో పని చేయుచున్న ఆయుర్వేద, హోమియోపతి వైద్యులకు మరియు వాయిద్యకారులకు మరియు వివిధ రంగాలలో వుండి నాయిబ్రాహ్మణ అభివ ృద్ధికి క ృషిచేస్తున్న పెద్దలకు ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తాదులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యం.సుబ్రహ్మణ్యం (ఏఈ) ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, రామ మద్దయ్య (టిడిపి కౌన్సిలర్), యం.శీనయ్య ట్రెజరర్, నాగ పుల్లయ్య (ట్రెజరర్), బాంబే వెంకటేశ్వర్లు, శేఖర్, చిందుకూరు శ్రీనివాసులు, తిరుపతయ్య, నాయీబ్రాహ్మణ బందువులు, మిత్రులు, భక్తులు అధిక సంఖ్యలో అత్యంత భక్తి శ్రద్దలతో పాల్గొనడం జరిగింది.

# గాలి కాలుష్యం అరికట్టి హరిత విప్లవం సృష్టించండి:

## ఎంపీడీఓ - సి శివ మల్లేశ్వరప్ప



**శిరివెళ్ళ : పల్లె వెలుగు –** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శనివారం స్వఛరేద స్వరా?ంధ్ర కార్యక్రమంలో భాగంగా గాలి కాలుష్యం హరిత విప్లవం కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శిరివెళ్ళ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఈవో అశ్వినీ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎంపీడీఓ సి శివమల్లేశ్వరప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా ఎంపీడీఓ మాట్లాడుతూ పలు రకాలుగా సంభవించే గాలి కాలుశ్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వఛమైన గాలి లభించాలంటే మొక్కలు నాటి పెంచి పెద్ద చేసి పచ్చని వ ృక్షాలుగా సంరక్షించాలని పేర్కొన్నారు. గాలి కాలుష్యం కారణంగా సంభవించే అనారోగ్య పరిస్థితులను వివరించారు. పర్యావరణ పరిరక్షనే ధ్యేయంగా జీవిత ప్రయాణాన్ని కొనసాగించాలని అన్నారు. ఈవో అశ్విని కుమార్ మాట్లాడుతూ సుసంపన్నమైన ఆరోగ్యకరమైన స్వఛమైన గాలి భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని కోరారు. అనంతరం పలు ప్రాంతాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ,వార్డు మెంబర్ ముల్లా అన్వర్, జనసేన పార్టీ నేత పెసరాయి చాంద్ బాషా, అంగన్వాడి ఆశా కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తైక్వాండోలో క్రీడాకారులు రాణించాలి..

## రాష్ట్ర మంత్రి టీజీ భరత్




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని ఏ.క్యాంపు సమీపంలోని శిక్షణ కేంద్రంలో తైక్వాండో కోచ్ జి.షబ్బీర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన క్రీడాకారులకు మంత్రి టీజీ భరత్ బెల్ట్స్ ప్రధానం చేశారు. ఈ సందరరేగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్ద పెద్ద నగరాల్లో వేలు, లక్షల్లో కోచింగ్ కోసం డబ్బులు తీసుకుంటారన్నారు. మనకు తక్కువ ఖర్చుకే ఇలాంటి క్రీడల్లో శిక్షణ లభిస్తుందన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్క తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. క్రీడాకారులు కూడా బెల్ట్స్ సాధించామని అంతటితో ఆగిపోకుండా మరింత కష్టపడాలన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల కోటాలో కూడా అవకాశాలు దక్కుతాయన్నారు. ప్రతి ఒక్కరికీ జీవితంలో వ్యాయామం ఎంతో అవసరమన్నారు. పుస్తకాలతోనే కుస్తీ పట్టకుండా వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఇక ఇటీవలె ప్రధాని నరేంద్ర మోడీ గారు కర్నూలు పర్యటనకు వచ్చి కర్నూలు పేరును దేశ, ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా చేశారన్నారు. రానున్న రోజుల్లో కర్నూలుకు భారీగా పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. యువతకు ఇక్కడే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ షబ్బీర్, కార్పొరేటర్ క్రైప పద్మలతా రెడ్డి, నాయకులు చంద్రమోహన్, వినోద్ చౌదరి, శేఖర్, ప్రమోద్, రామక ృష?, అనిల్, మల్లికార్జున గౌడ్, వెంకటేష్, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, కార్డియాలజిస్టు ఇందుప్రకాశ్, స్కూల్ గేమ్స్ సెక్రెటరీ క ృష?, సీపీఐ నాయకులు రామక ృషా?రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం



కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**పల్లెవెలుగు అక్టోబర్ కర్నూలు క్రైమ్** జిల్లా లో గత 9 నెలలో6,858 డ్రంకెన్ డ్రైవ్ కేసులు 13,555 ఓపెన్ డ్రింకింగ్ కేసులు . ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. గత ( 2025 జనవరి



నుండి సెప్టెంబర్ వరకు ) 9 నెలలో 6,858 డ్రంకెన్ డ్రైవ్ కేసులు 13,555 ఓపెన్ డ్రింకింగ్ కేసులునమోదు చేశారని మద్యం తాగి వాహనాలు నడపడం వల్లే రోడ్డు ప్రమదాలు ఎక్కువగా జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంకెన్ డ్రైవ్ ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు ముమ్మరం చేశారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

# గాలిలోని కాలుష్యాన్ని నియంత్రించండి:

## ఎస్ జి టి ఆర్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి ఇంద్రావతి:



**శిరివెళ్ళ:– పల్లె వెలుగు** మండల పరిధిలోని యర్రగుంట్ల లోని ఎస్ జి టి ఆర్ యం ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో శనివారం స్వరా?ంధ్ర స్వఛరేద్రా కార్యక్రమంలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందరరేగా కాలుష్య రహిత గాలి, అనే అంశంపై కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి కీలకోపన్యాసం చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి ప్రకారం ప్రతిఏటా కాలుష్య వలన మిలియన్ల జనం మ ృత్యువాత పడుతున్నారని కాబట్టి ప్రజలందరూ వాయు కాలుష్యం2.4 మిలియన్ల జనం మ ృత్యువాత పడుతున్నారుఅని కాబట్టి ప్రజలందరూ వాయి కాలుష్య కారణాల పట్ల జాగ్రత్త గా ఉండాలన్నారు. విచ్చలవిడిగా ఏసీలు, మోటార్ వాహనాలు, ఫ్రిజ్లు వాడ రాదని హితవు పలికారు. కళాశాల ఎస్ ఏ ఎస్ ఏ కన్వీనర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ అభివ ృద్ధి చెంది న దేశాలలో గాలి కాలుష్య కారణంగా గుర్తింపబడిన నిషేధించడం జరిగిందని మనదేశంలో ఉనికిలో ఉండడం చాలా ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఈ విషయంపై అవగాహన కలిగి ఉండాలన్నారు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జనార్ధనుడు మాట్లాడుతూ గాలి కలుషితం వలన భూగోళంపై మానవాళి మనగడకే ముప్పు పొంచి ఉందని అభివ ృద్ధి పేరుతో వాతావరణాన్ని నాశనం చేయరాదన్నారు. ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ గాలి కాలుష్య నియంత్రణ పై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందరమేు గా పవర్ సొల్యూషన్ ప్రతినిధి మాట్లాడుతూ ప్రతినిధులు పీఎం సూర్యఘర్ అంశం గురించి వివరంగా తెలియజేశారు. సోలార్ యూనిట్ల స్థాపనకు బ్యాంకులు మంజూరు చేస్తున్న సబ్సిడీల గురించి ప్రోత్సాహకరమైన విషయాలు తెలియజేశారు. ఆంగ్ల భాష ఉపాధ్యాయుడు క ృష?మూర్తి యాంకరింగ్ సభకు కలికితురాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతగా సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

# బీసీ రిజర్వేషన్ మా జన్మ హక్కు..

## సాధించి తీరుతాం -బీసీ సంఘాలు



**వెల్దండ అక్టోబర్ 18 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ల న్యాయమైన వాటా కోసం శనివారం చేపట్టిన బంధు వెల్దండలో విజయవంతమైంది. బీసీ సంఘాలు , బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు వెల్దండలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ, పార్టీలతో పాటు ఎమ్మార్పీఎస్, గిరిజన, మైనార్టీ, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున రోడ్డు పైకి తరలివచ్చి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి బీసీ నాయకులు పురుషోత్తమ చారి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కోరడం న్యాయబద్ధమైన పోరాటమని ఎవరెన్ని అడ్డంకులు స ృష్టించినా బీసీ ప్రజలంతా పార్టీలకతీతంగా ఏకమై సాధించుకుంటామని, రిజర్వేషన్ పొందడం మా జన్మ హక్కు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, ఎర్ర శీను ముదిరాజ్, కొయ్యల పుల్లయ్య,బీఆర్ఎస్వి యూత్ అధ్యక్షులు జంగిలి యాదగిరి, మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి లింగం, బాణావత్ హనుమంతు నాయక్, మంగళగిరి శ్రీను, రాజు నాయక్, సిర్సనగండ్ల శేఖర్ ,నరసింహ, యువ నాయకులు గండికోట రాజు, జంగిలి ఆనంద్, మట్ట భరత్ గౌడ్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర మనందరి బాధ్యత

## ఎంపీడీవో సుజాత, ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి




**ఒంటిమిట్ట అక్టోబర్ 18 పల్లె వెలుగు ప్రతినిధి:** ఒంటిమిట్టలో స్వరా?ంధ్ర– స్వఛే ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒంటిమిట్ట పంచాయతీ పరిధిలో ఘనంగా సైకిల్ ర్యాలీ మరియు స్వఛే ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీ సచివాలయం ప్రాంగణం నుంచే విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి స్వఛతేకు సంకేతంగా సైకిల్ ర్యాలీకి నాంది పలికారు. 'స్వఛే ఆంధ్ర %--% మనందరి బాధ్యత', 'పరిశుభ్రతే పరమో ధర్మః', 'స్వఛతే మన భవిష్యత్తు' అంటూ నినాదాలతో ఊరంతా మారుమ్రోగింది.ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ ు "స్వఛేఆంధ్ర మనందరి బాధ్యత మన ఇల్లు, మన పల్లె, మన ఊరు పరిశుభ్రంగా ఉండేలా ప్రతివారూ క ృషి చేయాలి. చెత్తను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా తగిన విధంగా తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలి. పరిశుభ్రతతో పాటు ప్రజలలో బాధ్యతా భావం పెంపొందించడమే స్వరా?ంధ్ర స్వఛారేధ్ర లక్ష్యం" అని పేర్కొన్నారు. ఒంటిమిట్ట ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ు "స్వఛతే మన భవిష్యత్తు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి మూలం. చిన్న పిల్లల నుంచే స్వఛతేపై అవగాహన పెంపొందించాలి. పోలీసులు కూడా పరిశుభ్రతకు తోడ్పాటు అందించేందుకు ప్రజలతో కలిసి పనిచేస్తారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, ఏపీవో శివశంకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి సుధాకర్, బిజెపి సీనియర్ నాయకులు నాయకుల గంగిరెడ్డి మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో ఎద్దు మ ృతి

**వెల్దండ అక్టోబర్ 18 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల సమీపంలోని రాచూరు తండాకు చెందిన పకీర వ్యవసాయ కాడి ఎద్దు శనివారం కరెంట్ షాక్ తో మ ృతి చెందింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ పొలంలో గడ్డిమేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగిలి కాడి ఎద్దు అక్కడికక్కడే మ ృతి చెందింది. మ ృతి చెందిన ఎద్దు విలువ 70 వేల రూపాయలు ఉంటుందని రైతు బోరున విలపిస్తూ ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.



## చెదురుపల్లి గ్రామంలో బీసీ రిజర్వేషన్ బందు విజయవంతం..!

వెల్దండ అక్టోబర్ 18 పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండల కేంద్రంలోని చెదురుపల్లి గ్రామంలో బీసీ జేఏసీ పిలుపు మేరకు బిసి బంధు నిర్వహించారు. ఈ సందరరేగా టిఆర్ఎస్ యువ నాయకుడు పోలే అశోక్ మాట్లాడుతూ.. బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కేటాయించడం శుభ పరిణామం. కానీ.. తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ ఆమోదం కోసం పంపించడం జరిగింది. రాష్ట్ర హైకోర్టు దీనిని కొట్టివేయడం జరిగింది. రాజ్యాంగబద్ధంగా లేని ఏ బిల్లునైనా హైకోర్టు కొట్టి వేస్తుందనే విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గతంలో బీసీల రిజర్వేషన్ పెంచాలని కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 25 శాతం 1971లో హైకోర్టు కొట్టి వేసింది, తమిళనాడు రాష్ట్రంలో చూసుకుంటే పెరియార్ రామస్వామి లాంటి బలమైన నాయకులు ఆనాటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నీ ఒప్పించి మొట్టమొదటి రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు రిజర్వేషన్ సాధించారని అన్నారు. ఇప్పుడు కూడా రాజ్యాంగ సవరణ చేసి బిల్లు పార్లమెంట్ ఆమోదిస్తే తప్ప 42 శాతం రిజర్వేషన్ సాధ్యం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి గౌడ్, బిక్షపతి గౌడ్, కొమ్ము నరసింహ గ్రామస్తులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ పరిరక్షణే ధ్యేయంగా ముందుకెళ్తాం.. ఎమ్మెల్యే కసిరెడ్డి

**కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 18 పల్లె వెలుగు దినపత్రిక:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్వహిస్తున్న బందులో భాగంగా కల్వకుర్తి పట్టణ బస్సు డిపో ఎదుట ధర్నాకు మంత్రి జూపల్లి క ృషా?రావు, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందరరేగా మంత్రి జూపల్లి క ృషా?రావు మరియు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపిస్తే తీర్మానాన్ని ఆమోదించకుండా తప్పించుకున్నారని మంత్రి మండిపడ్డారు. ఈ లక్ష్యసాధన కోసం ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని యావత్ బీసీ సమాజం సంఘటితం కావాల్సిన అవసరం ఉందని మంత్రి జూపల్లి క ృషా?రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి క ృషా?రావు తో పాటు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బ ృంగి ఆనంద్ కుమార్, కాలుష్య నియంత్రణ బోర్డు కమిటీ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్ అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, బీసీ సంఘాలు పాల్గొన్నారు.




# వెల్దండ మండల బిజెపి పార్టీ బీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా.. బండ శ్రీశైలం

**వెల్దండ అక్టోబర్ 18 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రంలోని రాచూరు గ్రామానికి చెందిన బండా శ్రీశైలంను బిజెపి బీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు శనివారం పార్టీ కార్యాలయంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొరిమిద్దే యాదగిరి తెలిపారు. ఈ సందరరేగా బండ శ్రీశైలం మాట్లాడుతూ.. పార్టీ తనను గుర్తించి అప్పజెప్పినటువంటి పదవికి న్యాయం చేస్తానని, కేంద్ర ప్రభుత్వ పథకాలను, అభివ ృద్ధి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయానికి క ృషి చేస్తానని తెలియజేశారు.



# బీసీ రిజర్వేషన్లు మా హక్కు






**గల్లి గల్లి లో లొల్లి పెట్టి**
**కుట్రలను చేధించి రిజర్వేషన్లు**
**సాధించుకుంటాం..**
**మేమంతో మాకంత అంటూ గత**
**ఎన్నికల ముందే గొంతెత్తినం..**
**కాంగ్రెస్ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తుంటే**
**ఓర్వలేని బీఆర్ఎస్, బీజేపీ..**
**తమ పార్టీలు గల్లంత్తుయతాయనే**
**అడ్డంకులు...**
**ఆ రెండు పార్టీల నాటకాలను ప్రజలు**
**గమనిస్తున్నారు...**
**మా హక్కులు సాధించే వరకు**
**పోరాటాన్ని విశ్రమించం....**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ వర్గాల**
**సంపూర్ణ మద్దతు...**
**ఇస్నాపూర్ లో రాస్తారోకో...**
**బీసీ మహనీయుల, బీసీ నినాదాలతో**
**కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద**
**ఎత్తున్న పాల్గొన్న కాంగ్రెస్, బీసీ శ్రేణులు..**

**స్వచ్ఛందంగా**
**మూతపడ్డ వ్యాపార సముదాయాలు..**

పటాన్ చెరువు అక్టోబర్ 18 పల్లె వెలుగు ప్రతినిధి: జనాభా ప్రాతిపదికన రాజకీయ అవకాశాలు తీసుకునే హక్కు మాకుంది అని, ఎవరెన్ని అడ్డంకులు స ృష్టించిన బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బీసీ బంద్ లో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో ఆయన బీసీ మహనీయుల, బీసీ నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. బీసీ వర్గాలతో కలిసి ఇస్నాపూర్ చౌరస్తాలో జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు.ఈ బంద్ కు ప్రజలు స్వఛరేదంగా మద్దతు తెలుపుతూ తమ వ్యాపార సముదాయాలను మూసివేశారు. ఈ సందరరేగా నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ నిర?యం తీసుకుంటే ఓర్వలేని కొన్ని పార్టీలు ఆ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. కామారెడ్డి లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీ కి కట్టుబడి రేవంత్ సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చట్టసభలో బిల్లులు ఆమోదించగా, బీఆర్ఎస్, బీజేపీలు దీనిని ఓర్వలేక అడ్డంకులు స ృష్టిస్తున్నాయని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లు అమలైతే తమ పార్టీల స్థానాలు తెలంగాణ లో గల్లంతవుతాయనే భయం రెండు పార్టీలకు పట్టుకుందని విమర్శించారు.నిజంగా బిజెపి పార్టీ కి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రపతి, గవర్నర్ల దగ్గర బీసీ బిల్లు ఆమోదింపచేసి పార్లమెంట్ లో 9వ షెడ్యూల్ లో పెట్టి మాట్లాడాలని సవాల్ విసిరారు.రెండు పార్టీల కపట నాటకాలను బీసీ బిడ్డలు గమనిస్తున్నారని తెలిపారు. తెలంగాణ బీసీలమంతా గల్లీ గల్లీలో లొల్లి పెట్టి కుట్రలను చేధించి మా రిజర్వేషన్లను సాధించుకుంటామన్నారు. ఆ రెండు పార్టీల కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని పేర్కొన్నారు.గత ఎన్నికల ముందు 'మేమంతో మాకంత' అని గళమెత్తి పోరాటం షురూ చేశానని గుర్తు చేశారు.బీసీల ఐక్యత, సామాజిక న్యాయం కోసం తెలంగాణ ఉద్యమ సూర్తేని నింపుకుని బీసీ పోరాటాన్ని ఉద ృతం చేసి మా న్యాయమైన హక్కులను సాధించుకుంటామని స్పష్టం చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాజకీయంగా న్యాయం చేసేందుకు ప్రయత్నించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ సమాజమంతా అండగా నిలుస్తుందన్నారు. మన న్యాయబద్ధమైన రిజర్వేషన్ల హక్కులను సాధించుకునే వరకు ఈ పోరాటం కొనసాగిద్దామని ఆయన బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కోల్కురి నరసింహారెడ్డి, ఎంపీటీసీ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కుమార్ గౌడ్, పటాన్చెరు బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీశైలం, టీపీసీసీ ప్రోటోకాల్ మెంబెర్ ఆదిత్య రెడ్డి, టీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్, మాజీ మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సుంకరి రవీందర్, ముత్తంగి అశోక్, ఎంఆర్పీఎస్ నాయకులు గడ్డ యాదయ్య, లింగం, మైలారం పాండు, శ్రీనివాస్, రజక నాయకులు వెంకటేష్, సంజీవ, మైనారిటీ నాయకుడు ఖదీర్, ఎట్టెయ్య, మన్నె రాజు, బీసీ సంఘాల నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు, టీఎంపీఎస్ నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, ప్రజలు తదితరులు పెద్దఎత్తున్న పాల్గొన్నారు..







# దొంగ ఎవరు దొర ఎవరు ?

**తెలంగాణలో పొలిటికల్ డ్రామా**
**పొలిటికల్ ఎజెండా**
**కంచె చేను మేసింది**
**బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నది ఎవరు**
**కామారెడ్డి డిక్లరేషన్**
**కాంగ్రెస్ కు కష్టకాలమే**
**రిజర్వేషన్లలో కొనసాగుతున్న**
**కాంగ్రెస్ హైడ్రామా**

నాగర్ కర్నూల్ ప్రతినిధి/శ్రీనివాస్ అక్టోబర్ 18,( పల్లెవెలుగు ) : తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ ప్రకటించాలని కోరుతూ ఈ నెల 18న బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ బీసీ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో దొంగలు దొంగలు కలిసి గట్లు పంచుకున్న చందంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయమైన 42% రిజర్వేషన్ను అమలు చేయవలసి ఉన్నప్పటికీ బీసీలు తలపెట్టిన రాష్ట్ర బంద్ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో బిజెపి ప్రభుత్వాలు ఉన్నప్పటికీ బీసీలకు రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా రెండు పార్టీలు దొందు దొందు గానే వ్యవహరిస్తూ తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తెలంగాణలో పొలిటికల్ హైడ్రామాలు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. రిజర్వేషన్లను చిత్తశుద్ధితో అమలు చేయవలసిన బాధ్యతగల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల చిత్తశుద్ధి లేక రాజకీయ లబ్ధి కోసం ఇరు పార్టీలు ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ బీసీ రిజర్వేషన్లను బిజెపి అడ్డుకుంటుందని అధికార కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంటే మరోపక్క కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42 శాతం బీసీలు రిజర్వేషన్లు బిజెపి పార్టీకి సంబంధం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికలలో కామారెడ్డి ఎన్నికల బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలకు బాధ్యత వహించాలని బిజెపి పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే బాధ్యత భారతీయ జనతా పార్టీ సమగ్రంగా సర్వే చేసి నిర?యం తీసుకుంటుందని ఆ పార్టీలో కొంతమంది అంటున్నారు. కాంగ్రెస్ మాత్రం అధికారంలోకి వచ్చి 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికలలో కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని అందులో భాగంగానే అసెంబ్లీలో బిల్ పాస్ చేస్తూ జీవో నెంబర్ 9 ని తెచ్చామని ఆ బిల్లు తెలంగాణ గవర్నర్ తో ఇప్పటికీ ఆమోదం పొందకుండా పెండింగ్ లో పెట్టడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రగా కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంది. ఒక పక్క కాంగ్రెస్ మరో పక్క బీజేపీ పార్టీలు ఒకరిపై ఒకరు బీసీ రిజర్వేషన్లపై ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకుంటూ ఈ రాష్ట్రంలో 80% జనాభా కలిగిన బీసీలను రాజకీయంగా ఇవ్వకుండా రాజకీయ హై డ్రామాలు చేస్తున్నారని ఇదంతా కూడా పొలిటికల్ డ్రామాగా పలువురు విశ్లేషకులు అంటున్నారు. . బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి బాధ్యత వహించాలని బిసి సంఘాల నాయకులు అంటున్నారు. 1990 నుండి వివిధ సందరాలేలో రిజర్వేషన్లలో 50% కంటే మించరాదని సుప్రీంకోర్టు పాలుసార్లు తీర్పు ఇచ్చినప్పటికీ ఆ విషయం తెలిసినా కూడా ఎవరైనా కోర్టులో కేసు వేస్తే వస్తుందని తెలిసి కూడా కామారెడ్డి డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై బీసీ సంఘాల నాయకులు నిప్పుల వర్షం కురిపిస్తున్నారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు అయినా కూడా బీసీ రిజర్వేషన్లపై అంతకంటే ముందు ఎందుకు శ్రద్ధ పెట్టలేదని గత రెండు మూడు నెలల నుంచి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నాటక ప్రదర్శన ప్రజలు అర్థం చేసుకోవాలని బీసీలు కోరుతున్నారు. ఇంతకాలం సైలెంట్ గా ఉంటూ బీసీలకు రిజర్వేషన్ అంశం కాంగ్రెస్ తెరపైకి తేవడంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రగా బీసీ సంఘాలు వివిధ కుల సంఘాలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. హడావుడిగా అసెంబ్లీలో బిల్ పెట్టి జీవో నెంబర్ 9 ని విడుదల చేస్తూ కాంగ్రెస్ కపట నాటకం ఆడుతుందని ప్రతి గంటకు లక్షల రూపాయలలో లాయర్లకు ఫీజులు చెల్లిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని పలువురు విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయలేక రాష్ట్ర బంద్ లో పాల్గొంటూ ర్యాలీలు తీయడం సిగ్గుచేటనే బీసీ సంఘాలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఈ రాష్ట్రంలో ఒక వింత రాజకీయ ఆచారం బయటపడిందని చెప్పడంలో సందేశం లేదని పలువురు అంటున్నారు. ఇందుకు నిదర్శనం బీసీ కుల సంఘాల పిలుపుమేరకు ఇచ్చిన బీసీ బంద్ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ ద్రోహులు తప్పులు కప్పిపుచ్చుకోవడానికి ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని విమర్శలు వస్తున్నాయి. బీసీలపై చిత్తశుద్ధి లేక డ్రామాలు చేస్తున్న పార్టీలకు బీసీలు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం గుర్తి చెప్పే సమయం ఆసన్నమైందని టిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో హెచ్చరిస్తున్నారు. మరోపక్క బిసి కుల సంఘాలలో అనేక సంఘాల నాయకులు 42% రిజర్వేషన్ అమలు చేయడంలో విఫలమైన పార్టీలను బొంద పెడతామని హెచ్చరిస్తున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో తీన్మార్ మల్లన్న నాయకత్వంలో కొత్తగా ఏర్పడ్డారు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కూడా 42 శాతం రిజర్వేషన్లపై రాజీలేని పోరాటాలకు సిద్ధమైంది. మరోపక్క అఖిలపక్ష ఐక్యవేదిక. బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ. బీసీల్లోని అన్ని కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు 42% రిజర్వేషన్ అమలు చేసి తీరాలని లేకపోతే రాజకీయ సన్యాసం తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. మొత్తం మీద తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ అంశం రాజకీయ ఉచ్చుల్లో పడిపోయింది. రిజర్వేషన్లు అమలు అయ్యే పరిస్థితి కనిపించకపోవడంతో బీసీలను మోసం చేస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం బుద్ధి చెప్పాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న హెచ్చరిస్తున్నారు.



## మృతురాలి కుటుంబానికి ఉప్పల ట్రస్టు ఆర్థిక సహాయం



వెల్దండ అక్టోబర్ 18 పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కాలే లక్ష్మమ్మ అనారోగ్యంతో శనివారం ఉదయం మ ృతి చెందారు. ఈ విషయాన్ని అజిలాపూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మ ృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాలే వెంకటయ్య సిద్ధ గొని రమేష్ గౌడ్ కొప్పుల రవికుమార్ గౌడ్ ,సిద్దగోని రమేష్, కాలే తిరుపతి, కాలే రామస్వామి కాలే జంగయ్య ,వెంకటయ్య ,శ్రీశైలం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకవైపు రిజర్వేషన్లను అడ్డుకుంటూ..మరోవైపు బంద్‌లో పాల్గొంటూరా?: ఆకుతోట కుమారస్వామి

**-బీసీల పాపం బిజెపికి తప్పక తగులుతుంది**
**-స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర వ్యాప్త బంద్**
**-ఆందోళనలో పాల్గొన్న ఆకుతోట కుమారస్వామి**
**-బీసీ రిజర్వేషన్లు ఆగడానికి బీజేపీనే కారణమని ఆరోపణ**



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 18 స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రిజర్వేషన్ల అమలును అడ్డుకున్నదే బీజేపీ అని, ఇప్పుడు అదే పార్టీ బంద్‌లో పాల్గొంటూ డ్రామాలు ఆడుతోందని ఆయన ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలనే డిమాండ్‌తో బీసీ జేఏసీ శనివారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్‌కు మద్దతుగా ఆకుతోట కుమారస్వామి బీసీ జేఏసీ నాయకులతో కలిసి మొగుళ్లపల్లి బస్టాండ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీ తీరుపై మండిపడ్డారు. తమ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో పూర్తి చిత్తశుద్ధితో ఉందని ఆకుతోట కుమారస్వామి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చట్టసభల్లో బీసీ బిల్లును ఆమోదించి, ఆర్డినెన్స్ కూడా జారీ చేసిందన్నారు. గవర్నర్ ఒక్క సంతకం పెట్టి ఉంటే ఈ సమస్యే ఉండేది కాదని, కానీ, బిల్లును ఆపాలనే కుట్రతోనే దానిని కేంద్రానికి పంపారని ఆరోపించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వం జీవో జారీ చేస్తే, బీజేపీ నేతలే కోర్టుకు వెళ్లి దానికి అడ్డుపడ్డారని గుర్తు చేశారు. ఒకవైపు చట్టపరంగా అడ్డంకులు స ృష్టిస్తూ, మరోవైపు ఇప్పుడు బీసీల కోసం చేపట్టిన బంద్‌లో పాల్గొనడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆకుతోట కుమార్ స్వామి తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, భారత రాష్ట్ర సమితి నాయకులు, బిసి జేఏసీ నాయకులు, ధర్మసమాజ్ పార్టీ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహబూబునగర్ ఉమ్మడి జిల్లాలో బిసి బంద్ ప్రశాంతం

**ఉమ్మడి జిల్లా ఎస్పీలు ప్రకటన**



నాగర్ కర్నూల్ ప్రతినిధి/శ్రీనివాస్ అక్టోబర్ 18,( పల్లెవెలుగు ) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 18న శనివారం తలపెట్టిన బీసీ బంద్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రశాంతంగా విజయవంతంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బంద్ కార్యక్రమం ముగిసిందని ఉమ్మడి జిల్లాలోని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి జానకి. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్. గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు. నారాయణపేట జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు. ఉదయం నాలుగు గంటల నుంచి పోలీసులు ఆయా జిల్లా కేంద్రాలలో పూర్తిస్థాయిలో పటిష్టంగా బందోబస్తు ఏర్పాటు చేశామని ముఖ్యంగా ఆర్టీసీ డిపోల ముందు బస్టాండ్ ప్రాంతాలలో ప్రతీక పోలీస్ సిబ్బందిని బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎక్కడ కూడా ఇలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని కొన్ని గంటలపాటు ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించిపోయిందని జిల్లా ఎస్పీలు ప్రకటించారు. ఆ తర్వాత ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపరుస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ బంద్ కార్యక్రమం సందరరేగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరిస్తూ ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించుకున్నారని బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ చేపట్టిన ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు పాల్గొన్నప్పటికీ అందరూ ఐకమత్యంతో కలిసికట్టుగా బంద్ సంపూర?ంగా విజయవంతం చేశారని అన్నారు. బందు సందరరేగా వనపర్తి నాగర్ కర్నూల్, మహబూబ్నగర్, గద్వాల, నారాయణపేట, జిల్లాలలో పోలీస్ సిబ్బంది డీఎస్పీ స్థాయి నుంచి హోంగార్డు స్థాయి వరకు బంధ బస్సులో పాల్గొన్నారు రోడ్డు పెట్రోలింగ్ సెన్సిటివ్ ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ ట్రాఫిక్ నియంత్ర చర్యలు చేపట్టడం జరిగిందని ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలు ద్వారా పరిస్థితి పర్యవేక్షణ చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా జిల్లాల ఎస్పీలతో పాటు నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ తో పాటు వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు. మహబూబ్నగర్ డిఎస్పి వెంకటేశ్వర్లు. తదితర సిఐలు ఎస్సైలు. బందోబస్తులో పాల్గొన్నారు.

## బిజెపితోనే బీసీలకు న్యాయం

**రాబోయే రోజుల్లో అన్ని రంగాలలో 42%**
**రిజర్వేషన్లు రావడం ఖాయం**
**ఓటు బ్యాంకు రాజకీయాలకు చిల్లుచీటి**
**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రం గౌడ్**



నాగర్ కర్నూల్ ప్రతినిధి/శ్రీనివాస్ అక్టోబర్ 18,( పల్లెవెలుగు ) : దేశవ్యాప్తంగా బీసీలకు బిజెపి ద్వారానే న్యాయం జరుగుతుందని, దేశంలో అనేక రకాల చట్టాలను తీసుకొచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాబోయే రోజులలో చట్టం తేవడం ఖాయమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర గౌడ్ అన్నారు. రాష్ట్రంలో ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేసిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మాయమాటలతో కల్లబోలి మాటలతో బీసీలకు మోసం చేస్తూ కాలయాపన చేస్తూ నాటకాలు ఆడుతున్నదని ఆరోపించారు. ఇకమీదట ఓటు బ్యాంకు రాజకీయాలకు చెల్లవని, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ జనాభాలో కులగణనను చేయాలని నిర?యించిందని, ఈ గుణన పూర్తయిన వెంటనే బీసీలకు 42% రిజర్వేషన్లు రావడం ఖాయం అన్నారు. బీసీలకు బిజెపితోనే న్యాయం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ద్వారా నే బీసీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.